జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php








సంపుటి 12 సంచిక 181 విశాఖపట్నం | బుధవారం 17 మార్చి 2021 | 8 పేజీలు | వెల : 5.00


## అన్ని బ్యాంకులను ప్రైవేటీకరించట్లేదు

### కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్



**న్యూఢిల్లీ, ప్రజాపాలన ప్రతినిధి :** ప్రభుత్వ రంగ అన్ని బ్యాంకులను ప్రైవేటీకరించట్లేదని, బ్యాంకు ఉద్యోగుల ప్రయోజనాలను పరిరక్షించబడుతాయని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ హామీ ఇచ్చారు. ప్రభుత్వ రంగ బ్యాంకుల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా తొమ్మిది యూనియన్లు రెండు రోజుల దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. "ప్రైవేటీకరణ నిర్ణయం బాగా ఆలోచించి తీసుకున్న నిర్ణయం. ప్రభుత్వ రంగ బ్యాంకులు కొనసాగుతాయని పబ్లిక్ ఎంటర్‌ప్రైస్ పాలసీ స్పష్టంగా చెబుతోంది. అలాంటప్పుడు అన్ని ప్రభుత్వ బ్యాంకులను విక్రయిస్తున్నారని చెప్పడం సరికాదు. అన్ని బ్యాంకులను ప్రైవేటీకరించట్లేదు. ప్రైవేటీకరించే బ్యాంకుల ప్రతి సిబ్బంది వేతనాలు, పింఛన్లు వంటి ప్రయోజనాలను తాము రక్షిస్తామని" సీతారామన్ అన్నారు. నేడు దేశవ్యాప్తంగా కీలకమైన బ్యాంకింగ్ కార్యకలాపాలు సమ్మె వల్ల మూతపడ్డాయి. రూ. 1.75 లక్షల కోట్లు సమీకరణ కోసం రెండు ప్రభుత్వ రంగ బ్యాంకులను ప్రైవేటీకరించాలనే ప్రభుత్వ ప్రణాళికతో ఈ సమ్మె ప్రారంభమైంది. 2022 ఆర్థిక సంవత్సరం మొత్తం పెట్టుబడులను కేంద్ర ఆర్థిక మంత్రి ప్రకటించారు. పీఎస్‌బీల్లో వేల సంఖ్యలో ఉద్యోగులు ఉండటంతో ప్రైవేటీకరణ ప్రక్రియపై ఆచి తూచి అడుగులు వేస్తోంది. ఉదాహరణకు.. యూనియన్ల గణాంకాల ప్రకారం బీవోఐలో 50,000 మంది పైచిలుకు ఉద్యోగులు ఉన్నారు. అలాగే సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో 33,000 మంది, ఐవోబీలో 26,000 మంది, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్రలో 13,000 మంది దాకా సిబ్బంది ఉన్నారు.

# ఉపాధి హామీ పనుల్లో రికార్డు సృష్టించాం

### ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి



**అమరావతి, ప్రజాపాలన ప్రతినిధి :** అమూల్ సంస్థతో కలిసి గ్రామీణ ప్రాంతాల్లో విప్లవాత్మక చర్యలకు శ్రీకారం చుట్టామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఎన్నికలు కారణంగా చాలా రోజులగా కలెక్టర్లతో సమావేశం కాలేకపోయానని, జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల ప్రక్రియలో ఆరు రోజుల ప్రక్రియ మాత్రమే మిగిలి ఉందని తెలిపారు. అది కూడా ముగిస్తే.. ఇక వ్యాక్సినేషన్, పరిపాలన, అభివృద్ధి కార్యక్రమాల మీద దృష్టిపెట్టే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఉపాధి హామీ పనులు, ఇళ్లపట్టాలు, స్కూళ్లు, అంగన్‌వాడీ సెంటర్లలో నాడు – నేడు, మల్టీపర్పస్ ఫెసిలిటీ సెంటర్లు, మెడికల్‌కాలేజీలు, ఆర్ అండ్ బి, వైయస్సార్ బీమా, జగన్నతోడు, వైయస్సార్ చేయూత, వైయస్సార్ ఆసరా ప్రగతి, రబీ –2020, ఖరీఫ్–2021 పంటల కొనుగోళ్లు, జగనన్న విద్యా దీవెన , వాలంటీర్లకు సత్కారం, వైయస్సార్ సున్నా వడ్డీ రైతులకు, వైఎస్సార్ సున్నా వడ్డీ స్వయం సహాయ సంఘాలకు, జగనన్న వసతి దీవెన కార్యక్రమాలపై సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో సీఎం వైఎస్ జగన్ ఏమన్నారో ఆయన మాటల్లోనే.. 'ఉపాధిహామీ పనుల్లో రికార్డు సృష్టించాం. మార్చి 15 నాటికి 2427 లక్షల పనిదినాలు కల్పించాం. 2525 పనిదినాలు ముగియనున్న ఆర్థిక సంవత్సరంలో ఇవ్వగలిగాం. దాదాపు రూ. 6వేల కోట్ల రూపాయలు ఉపాధి హామీ కింద కూలీలకు ఇవ్వగలిగాం. కలెక్టర్లందరికీ అభినందనలు. యుద్ధ ప్రాతిపదికన గ్రామ సచివాలయాల నిర్మాణాలను పూర్తిచేయాలి. మే, 2021 నాటికి అన్ని భవనాలూ పూర్తయ్యేలా చూడాలి. అలాగే ఆర్బీకేలను పూర్తి చేయడంపైనా దృష్టిపెట్టాలి. ఆర్బీకేల ఏర్పాటును ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. అలాగే వైయస్సార్ హెల్త్‌క్లినిక్స్‌ను పూర్తిచేయడంపైనా దృష్టిపెట్టాలి. వీటన్నింటిపైనా కలెక్టర్లు, అధికారులు ప్రత్యేక దృష్టిపెట్టాలి. పాల రైతులకు మంచి ధర వచ్చేలా కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తున్నాం. దీనివల్ల గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుంది. బీఎంసీ, ఏఎంసీల నిర్మాణాల పైనా దృష్టిపెట్టాలి. నెలాఖారు కల్లా అన్ని ప్రాంతాల్లో బీఎంసీ, ఏఎంసీల నిర్మాణం మొదలుపెట్టాలి, ఆగస్టుకల్లా పూర్తిచేయాలి. ఉపాధిహామీ కింద మొదలుపెట్టిన సీసీ రోడ్లు, డ్రైన్స్‌ను వెంటనే పూర్తి చేయాలి. అక్కడక్కడా మిగిలిపోయిన ఇళ్లపట్టాల పంపిణీని పూర్తి చేయాలి. అలాగే కొత్తగా దరఖాస్తు పెట్టుకున్న వారికి 90 రోజుల్లోగా పట్టాలు ఇవ్వాలి. కచ్చితంగా నిర్ణీత సమయంలోగా అర్హులైన వారికి ఇంటిస్థలం పట్టా అందాలి. కొత్తగా అర్హులుగా గుర్తించిన 11,334 మందికి పట్టాలను కూడా వెంటనే అందించాలి. మిగిలిన దరఖాస్తుల వెరిఫికేషన్ కూడా పూర్తిచేయాలి. ఏప్రిల్ నుంచి వీరికి అవసరమైన భూముల గుర్తింపు, కొనుగోలు ప్రక్రియలపై దృష్టిపెట్టాలి. తొలివిడతలో 15.60లక్షల ఇళ్లను నిర్మించబోతున్నాం. దీనికి సంబంధించిన అన్నిరకాల ప్రక్రియలను పూర్తిచేయాలి. ఇళ్ల నిర్మాణానికి సంబంధించి సన్నాహక పనులను ముమ్మరం చేయాలి. లే అవుట్లలో నీళ్లు, కరెంటును వెంటనే ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలి. ఏప్రిల్ 15 కల్లా ఈ లేఅవుట్లలో కరెంటు, నీటి సదుపాయాలను ఏర్పాటు చేయాలి. ఏప్రిల్ 15 నుంచి ఇళ్ల నిర్మాణం ప్రారంభం అవుతుంది. ప్రతి కాలనీలో ఒక మోడల్‌హౌస్ కట్టాలి. తామే ఇళ్లు కట్టుకుంటామన్న వారికి నిర్మాణ సామగ్రిని అందించాలి. పెద్ద మొత్తంలో ప్రభుత్వం నిర్మాణ సామగ్రిని కొనుగోలుచేస్తున్నందున లబ్ధిదారులకు తక్కువ ధరకు సిమ్మెంటు, స్టీలు, మెటల్ లాంటి నిర్మాణ సామగ్రి లభిస్తుంది, వారికి మేలు జరుగుతుంది. గ్రామ సచివాలయాల్లోని ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, డిజిటల్ అసిస్టెంట్లు,

మిగతా 2లో..

## విభజన హామీల మేరకు ఏపీలో విద్యాలయాలను అభివృద్ధి చేయాలి



- సెంట్రల్ యూనివర్శిటీలు, ఐఐటీలు వంటివి మంజూరు చేశారు..అభివృద్ధి జరగలేదు
- కేటాయించిన నిధులు సమర్థవంతంగా వినియోగించండి
- విద్యావ్యవస్థకు బడ్జెట్‌లో కేటాయింపులు అధికం చేయాల్సి ఉంది
- విద్యావిధానంలో డిజిటల్ సేవలను అభివృద్ధి పెరగాలి
- విద్యాశాఖ బడ్జెట్‌పై చర్చలో ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు

**న్యూఢిల్లీ. ప్రజాపాలన ప్రతినిధి :** ఆంధ్రప్రదేశ్ విద్యార్థుల విద్యా అవసరాలు నిరంతరం విస్మరించబడుతున్నాయని ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం కేంద్రం మంజూరు చేసిన సెంట్రల్ యూనివర్శిటీలు, ఎన్ఐటీ, ఐఐటీ, ఐఐఐటీ, వ్యవసాయ, గిరిజన విశ్వవిద్యాలయాలు ఇంత వరకు అభివృద్ధి చేయలేదని ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు పార్లమెంట్‌లో మాట్లాడారు. మంగళవారం పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో విద్యాశాఖ బడ్జెట్‌పై చర్చలో శ్రీకృష్ణదేవరాయలు ప్రసంగించారు. ఈ విశ్వవిద్యాలయాల అభివృద్ధికి నిధులు కేటాయించినా వాటిని పటిష్టంగా వినియోగించడం లేదన్నారు. 2018–19లో సెంట్రల్ యూనివర్శిటీకి రూ. 83కోట్లు కేటాయింపులు చేయగా, అందులో రూ. 9కోట్లు వినియోగించారని, అలాగే ఏపీ, తెలంగాణ గిరిజన విశ్వవిద్యాలయానికి రూ. 81కోట్లు కేటాయించి కేవలం రూ. 3కోట్లు వినియోగించారన్నారు. ఇలాగే అన్ని యూనివర్శిటీలకు నిధుల వినియోగం సరిగ్గా లేదని తెలిపారు. ఇక 2019లో ఐఐటీ, ఐఐఐటీ, ఎన్ఐటీ లకు కేటాయించిన న్విధులు ఉన్నత ఫైనాన్సింగ్ ఏజన్సీకి మళ్లించబడ్డాయన్నారు. కేటాయింపులు మాత్రమే కాకుండా వాటిని సమర్థవంతంగా అమలు చేయాలన్నారు. కేంద్రం విద్యకు సంబంధించిన బడ్జెట్ కేటాయింపులు

మిగతా 2లో..

## తిరుపతి ఉప ఎన్నికలో 3 లక్షల మెజార్టీ సాధిస్తాం



**అమరావతి, ప్రజాపాలన ప్రతినిధి :** తిరుపతి ఉప ఎన్నికలో కూడా రికార్డ్ సృష్టిస్తామని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. 3 లక్షల వరకు మెజారిటీ సాధిస్తామన్న నమ్మకం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. తిరుపతి లోక్‌సభ పరిధిలోని అన్ని మున్సిపాలిటీల్లోనూ భారీగా గెలిచామని తెలిపారు. సీఎం జగన్ పరిపాలన వల్లే ఈ ఫలితాలన్నీ రాబోతున్నాయని పేర్కొన్నారు. ఎన్నికలకు సంబంధించిన అన్ని కేసులు క్లియర్ అయ్యాయని మంత్రి పెద్దిరెడ్డి తెలిపారు. ఇప్పుడు ఎస్ఈసీ వెంటనే జెడ్పీ, ఎంపీటీసీ ఎన్నికలు పెట్టాలని కోరుతున్నానని పేర్కొన్నారు. అన్ని ఎన్నికలు ఈయన హయాంలోనే పూర్తి కావాలని కోరుతున్నట్లు చెప్పారు. కేవలం 6 రోజుల్లో ఎన్నికలు పూర్తవుతాయని, ఈ ఎన్నికలు పూర్తి చేస్తే మేం వాక్సినేషన్ ప్రక్రియను పూర్తి చేస్తామని వివరించారు. ఈనెల 18వ తేదీన జరిగే మేయర్, డిప్యూటీ మేయర్

మిగతా 2లో..

## ఒక్క నోటీసుతో బాబు ప్రాణాలకు వచ్చిన ముప్పేంది?



**తాడేపల్లి, ప్రజాపాలన ప్రతినిధి :** ఎన్నెన్నో అక్రమాలు చేసి మీరు దళితుల భూముల్ని కొట్టేశారు.. రాజధాని పేరుతో మీ సొంత వారికి భూములు ఎలా కాజేశారో అందరికీ తెలుసు అని చంద్రబాబుకు అందిన నోటీసులపై విద్యాశాఖ మంత్రి అదిమూలపు సురేశ్ పేర్కొన్నారు. నోటీస్ ఇవ్వగానే ఎందుకు ఉలిక్కి పడుతున్నారని ప్రశ్నించారు. చట్టం తన పని తాను చేసుకుపోతుందని పేర్కొన్నారు. బినామీల పేరుతో వేలాది ఎకరాలు కాజేశారని, ఆ రోజే మేము జరిగిన అక్రమాలు ప్రశ్నించామని గుర్తుచేశారు. విచారణకు సహకరిస్తే మరిన్ని అక్రమాలు బయటకు వస్తాయని తెలిపారు. మీలా మాకు వ్యవస్థలను మ్యానేజ్ చేయడం రాదని మంత్రి సురేశ్ పేర్కొన్నారు. ఒక్క నోటీసుతో చంద్రబాబు

మిగతా 2లో..

## తిరుపతి, సాగర్ ఉప ఎన్నిక షెడ్యూల్ విడుదల

**న్యూఢిల్లీ, ప్రజాపాలన ప్రతినిధి :** తిరుపతి పార్లమెంట్, నాగార్జునసాగర్ అసెంబ్లీ ఉప ఎన్నికకు కేంద్ర ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసింది. ఈ నెల 23న నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు తెలిపింది. నామినేషన్ దాఖలుకు ఈ నెల 30 చివరి తేదీగా ఈసీ పేర్కొంది. ఏప్రిల్ 17న పోలింగ్, మే 2న ఫలితాలు వెల్లడించున్నట్లు తెలిపింది. కాగా తిరుపతి ఎంపీగా ఉన్న బల్లి దుర్గా ప్రసాద్ రావు(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ), నాగార్జున సాగర్ ఎమ్మెల్యేగా ఉన్న నోముల నర్సింహయ్య(టీఆర్ఎస్) ఆకస్మిక మరణంతో ఆయా స్థానాలకు ఉప ఎన్నిక అనివార్యమైంది. ఇక పశ్చిమ బెంగాల్, తమిళనాడు, కేరళ, అసోం, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి ఈసీ ఫిబ్రవరి 26న షెడ్యూల్ విడుదల చేసిన విషయం విదితమే. ఈ క్రమంలో తిరుపతి,

మిగతా 2లో..







# ఉపాధి హామీ పనుల్లో రికార్డు సృష్టించాం

(మొదటిపేజీ తరువాయి)

వెల్ఫేర్ అసిస్టెంట్లు, వాలంటీర్లు.. ఇలా వీరి సేవలను వాడుకోవాలి' అని సీఎం జగన్ ఆదేశించారు.

**నాడు – నేడు**

'మొదటి విడత స్కూళ్లలో మార్చి 31 నాటికి పనులు పూర్తికావాలి. 10 రకాల సదుపాయాల నాడు – నేడు కింద స్కూళ్లకు సమకూరుతున్నాయి. పెయింట్ పనులపై కాస్త దృష్టిపెట్టాలి. వైయస్సార్ ప్రీ ప్రైమరీ స్కూల్స్ కింద అంగన్‌వాడీల్లో కూడా నాడు–నేడు పనులు చేపడుతున్నాం. 6ఏళ్లలోపు వయసులో 80శాతం వరకూ మెదడు అనేది అభివృద్ధి చెందుతుంది. అందుకనే ఈవయసులో ఉన్న చిన్నారులపై ప్రత్యేక దృష్టిపెట్టాం. ప్రీ ప్రైమరీ స్కూల్స్ పట్ల ప్రత్యేక శ్రద్ధ పెట్టాం. కొన్ని చోట్ల భవనాల నిర్మాణకోసం స్థలాలపై దృష్టిపెట్టాలి. అంగన్‌వాడీలకు ఇవ్వనున్న శిక్షణపై అధికారులు దృష్టిపెట్టాలి. ఆర్బీకేల పరిధిలో మల్టీపర్పస్ సెంటర్లను పెడుతున్నాం. మల్టీపర్పస్ సెంటర్లకోసం 50 సెంట్ల నుంచి ఒక ఎకరం స్థలం వరకూ కావాలి. వీలైనంత త్వరగా భూములను గుర్తించి సంబంధిత శాఖకు అప్పగించాలి. గోడౌన్లు, కోల్డు స్టోరేజీలు, డ్రైయింగ్ ఫ్లాట్ ఫాంలాంటి సదుపాయాలు గ్రామాల స్థాయి వరకూ రావాలి. రైతులకు మంచి ధరలు రావాలంటే.. ఈసదుపాయలు రావాలి. రెండో స్థాయిలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిలో 10–15 ఎకరాల భూమిని గుర్తించాలి. ఫుడ్ ప్రాసెసింగ్ కోసం ఈ భూమిని వినియోగిస్తాం

**మెడికల్‌కాలేజీల నిర్మాణం**

ప్రతి పార్లమెంటు నియోజకవర్గంలో ఒక మెడికల్‌కాలేజీని తీసుకువస్తున్నాం. బోధనాసుపత్రితోపాటు నర్సింగ్ కాలేజీ కూడా ఉండేలా చర్యలు తీసుకుంటున్నాం. కాలేజీలకు భూములను గుర్తించి, వాటిని సేకరించే పనులు పూర్తి చేయాలి. పులివెందుల, పిడుగురాళ్ల, అమలాపురం, పాలకొల్లు, ఆదోని, మచిలీపట్నంల్లో ఆరు చోట్ల ముందస్తుగా నిర్మాణాలు ఏప్రిల్‌లో మొదలు పెట్టడానికి చర్యలు తీసుకుంటున్నాం. జాతీయ రహదారుల నిర్మాణానికి అవసరమైన భూములను సేకరించాలి. దీనిపై కలెక్టర్లు దృష్టిపెట్టాలి. ప్రత్యేక సెల్‌ను ఏర్పాటుచేయాలి' అని సీఎం జగన్ స్పష్టం చేశారు.

# విభజన హామీల మేరకు ఏపీలో విద్యాలయాలను అభివృద్ధి చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

గతంతో పోల్చుకుంటే 6శాతం తగ్గింపు ఉన్నాయని, విద్యావ్యవస్థపై మరింత నిధులు కేటాయింపులు చేయాల్సి ఉందని శ్రీకృష్ణదేవరాయలు తెలిపారు. బాల్య విద్య బోధనను మెరుగుపరచడానికి 6 రాష్ట్రాల్లో 500 మిలియన్ డాలర్ల ప్రపంచ బ్యాంకు నిధులతో స్టార్స్ ప్రాజెక్ట్ ప్రారంభించబడిందని, అదే విధంగా 5 రాష్ట్రాల్లో అభ్యాస ఫలితాలను, పాఠశాల పాలనను మెరుగుపరచడానికి ఆసియా అభివృద్ధి బ్యాంక్ 500 మిలియన్లు ఇస్తున్న ఈ రెండు ప్రోగ్రామ్‌లలో ఏపీ చేర్చలేదని, ఇందులో ఆంధ్రప్రదేశ్‌కు స్థానం కల్పించాలన్నారు. భారతదేశాన్ని ప్రపంచ విద్యా కేంద్రంగా మార్చాలని మంత్రిత్వ శాఖ యోచిస్తోంది, అయితే, మంత్రిత్వ శాఖ దృష్టి, బడ్జెట్ కేటాయింపుల మధ్య పెద్ద అంతరం ఉందని ఎంపీ అన్నారు. భారతదేశ ఉన్నత విద్యను మార్చడానికి చేపట్టిన కార్యక్రమానికి 2020–21లో బడ్జెట్ కేటాయింపులు 1,413 కోట్లు అయితే, ఇది 2021%--%22 వరకు, ఎటువంటి కేటాయింపులు చేయలేదు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఉన్నత విద్యలో మెషిన్ లెర్నింగ్ వంటి బోధనా అంశాల్లో పురోగతి లేదు. కొన్ని కొత్త విధానాలతో శిక్షణ పొందిన అధ్యాపకుల తొలగింపు జరగబోతుంది. శిక్షణ పొందిన ప్రొఫెసర్లు లేకుండా అధిక నాణ్యత గల ఇంజనీరింగ్ విద్యలో ఈక్విటీని ఎలా తీసుకువస్తామని ఎంపీ ప్రశ్నించారు. కరోనా విపత్కర పరిస్థితుల్లో ఎదురైన లాక్‌డౌన్ విద్యావ్యవస్థలో డిజిటల్ సేవల ప్రాధాన్యతను తెలిపిందన్నారు. సుమారు 75శాతం విద్యార్థులకు ఇంటర్‌నెట్ సేవలు లేక లాక్‌డౌన్‌లో విద్యకు దూరమయ్యారన్నారు. విద్యార్థులకు ఇ వనరులు అందించేందుకు ప్రారంభించిన ఆపరేషనల్ డిజిటల్ బోర్డుకు న్యిధులు చాలా తక్కువగా కేటాయించారని, ఈ కార్యక్రమంలో ఎటువంటి అభివృద్ధి లేదన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో బడ్జెట్‌లో కేటాయింపుల కోతలతో విద్యవ్యవస్థలో పురోగతి ఎలా సాధించగలుగుతామని ప్రశ్నించారు. పాఠశాల విద్యాశాఖకు రూ.5000కోట్లు తక్కువ కేటాయింపులు, సమగ్ర శిక్ష బడ్జెట్ రూ.7000కోట్లు గతంలో కంటే తక్కువ కేటాయించినట్లు పేర్కొన్నారు.

## ఒక్క నోటీసుతో బాబు ప్రాణాలకు వచ్చిన ముప్పేంది?

(మొదటిపేజీ తరువాయి)


ప్రాణాలకు వచ్చిన ముప్పు ఏముంది అని ప్రశ్నించారు. ఆయన భద్రత విషయంలో కేంద్రం కల్పించుకోవాలి అనడం హాస్యాస్పదమని తెలిపారు. అలిపిరి సంఘటన తర్వాత ఆయన బ్లాక్ క్యాట్ కమాండోలను ఇప్పటికీ ఎలా వాడుకుంటున్నాడో అందరికీ తెలుసుని గుర్తుచేశారు. ఈ పీకే భాష ఎందుకు వస్తుందో అర్థం కావడం లేదని సందేహం వ్యక్తం చేశారు. ఆయన గడ్డంలో వెంట్రుక పీకడం కాదు.. పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు మిమ్మల్ని పీకేసిన విషయం చూసుకో అని హితవు పలికారు. దళితుల భూములను కాజేసిన వారు ఎంతటి వారైనా వదిలిపెట్టేది లేదు అని స్పష్టం చేశారు. అన్ని ప్రాంతాల సమాన అభివృద్ధికి సీఎం జగన్ కృషి చేస్తున్నారని మంత్రి సురేశ్ తెలిపారు. విజయవాడ, గుంటూరు ప్రజల్లో తమపై నమ్మకం పెరిగిందని పేర్కొన్నారు. సొంత అజెండా పేరుతో రైతులను మోసం చేసి కృత్రిమ ఉద్యమం నడిపిన వ్యక్తి చంద్రబాబు అని మంత్రి సురేశ్ తెలిపారు. మూడు రాజధానులతో అభివృద్ధి సాధ్యమని స్పష్టం చేశారు. అమరావతిలో సూర్యుడి వేడి 10 డిగ్రీలు తగ్గించేందుకు మబ్బుల్లో ఏసీ పెడతా అన్న వ్యక్తి చంద్రబాబు అని గుర్తుచేశారు. చంద్రబాబు ప్రజలను మోసం చేసినట్లు ప్రజలు గమనించారని చెప్పారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి పేరు చెబితే సంక్షేమ పథకాలు గుర్తుకు వస్తాయని పేర్కొన్నారు. చంద్రబాబు రాజకీయ జీవితంలో ఒక్క పథకమైనా గుర్తుకు వస్తోందా.. అని ప్రశ్నించారు. ఇప్పటికే మీ పార్టీ మూసుకుపోయిందని తెలిపారు. ప్రజా తీర్పుతో తమ బాధ్యత పెరిగిందని తెలిపారు. కంపెనీలు తీసుకువచ్చి యువతకు ఉపాధి అవకాశాలు పెంచుతామని, సుపరిపాలన, మంచి పాలన అందిస్తామని మంత్రి సురేశ్ వివరించారు. 200 రోజులుగా అమరావతిలో దళిత మహిళలు తమకు సెంటు జాగా కోసం పోరాడుతున్నారని, అవి చంద్రబాబుకు కనబడవా అని ప్రశ్నించారు.

## పారిశుద్య కార్మికులకు యూనిఫాం, వస్తువుల పంపిణీ



**వేటపాలెం, ప్రజాపాలన ప్రతినిధి :** పారిశుద్య కార్మికులకు అందచేసిన వస్తువులను సద్వినియోగం చేసుకోవాలని పంచాయితీ ప్రత్యేక అధికారి పంచాయితీరాజ్ డి. ఇ. శేషయ్య అన్నారు. మంగళవారం సాయంత్రం స్థానిక పంచాయితీ కార్యాలయంలో 27 మంది పారిశుద్య కార్మికులకు రెండు జతల దుస్తులు, రెండు కండువాలు, మూడులీటర్ల కొబరి నూనె, రెండు జతల పాదరక్షలు, 24 సంతూరు సబ్బులు, మాస్కులు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుద్య కార్మికులు ఈ వస్తువులు సద్వినియోగం చేసికొని పరిశుభ్రంగా జీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ ఇంచార్జి కార్యదర్శి బెల్లంకొండ ప్రసాద్, జూనియర్ అసిస్టెంట్ పృధ్వి, సచివాలయాల కార్యదర్శిలు రాజేశ్వరి, శివకుమారి, పంచాయతి సిబ్బంది, సుబ్బయ్య, సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు




**వేటపాలెం, ప్రజాపాలన ప్రతినిధి :** వాసవీ పరివార్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో మంగళవారం అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలను వేటపాలెంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా యువ శక్తి విభాగం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ప్రత్తి వెంకట సుబ్బారావు పాల్గొని విగ్రహానికి పుష్పమాలంకరణ చేసి వారి త్యాగాలు కొనియాడారు. ఈ సందర్భంగా ప్రత్తి వెంకట సుబ్బారావు మాట్లాడుతూ అమరజీవి శ్రీరాములు గారు మహాత్మాగాంధీ, స్వాతంత్ర్య ఉద్యమానికి ప్రేరోపితుడై స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొని, పలుమార్లు జైల్ కి వెళ్ళటం జరిగిందన్నారు. హరిజనుల ఆలయ ప్రవేశానికి వారు చేసిన పోరాటంతో దేశవ్యాప్తంగా గుర్తింపు పొంది, గాంధీజీ మెప్పు పొంది సభర్మతి ఆశ్రమం నిర్వాహకులయ్యారన్నారు. మాహిళలకు విద్యా అవకాశం కల్పించాలని ఉద్యమించారన్నారు. మద్రాస్ కేంద్రంగా ఏర్పడిని ఆంధ్ర రాష్ట్రని భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఏర్పాటుకు 51రోజులు ఆమరణ నిరాహార దీక్షలో పాల్గొని అశువులు బాసినారు. వారి త్యాగ ఫలితంగా ఏర్పడినదే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం. అందుకే మాజీ ముఖ్యమంత్రి కీర్తిశేషులు డాక్టర్ రాజశేఖర్ రెడ్డి అమరజీవి త్యాగాలను గుర్తించి నెల్లూరు జిల్లాకు అమరజీవి పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాగా నామకరణం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వంకా శ్రీనివాసరావు, కార్యదర్శి గొడవర్తి రామకృష్ణ, కోశాధికారి మరియు పంచాయతీ సభ్యులు ఊటుకూరి కోటిస్వామి గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ రంగాలను ప్రైవేటీకరించడం దుర్మార్గం



**విశాఖపట్నం ఉక్కుటౌన్ షిప్ మర్చి 16 ప్రజాపాలన ప్రతినిధి :** విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ (స్టీల్ ప్లాంట్ ఆర్చి) వద్ద 33 వ రోజు నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు శిబిరాన్ని రాష్ట్ర ఆశా వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీమతి ధనలక్ష్మి గారు ప్రారంభించారు. దీనిలో విశాఖ స్టీల్ ప్లాంట్ లోని సెంటర్ ప్లాంట్,ఆర్ ఏం హెస్ పి నుంచి ఒప్పంద కార్మికుల కార్యకర్తలు, అధికారులు అధికసంఖ్య లో పాల్గొన్నరు. వీరినుద్దేశించి శ్రీమతి ధనలక్ష్మి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఈ రోజున లాభనష్టాలతో సంబంధం లేకుండా ప్రతీఒక్క ప్రభుత్వరంగాన్ని అమ్మెస్తాం లేకపోతే మూసేస్తాతం అనడం అత్యంత దుర్మార్గం అని ఆమె తీవ్రంగా విమర్శించారు. అలాగే మోదీ గారి పాలనలో ఏఓక్క ప్రభుత్వరంగాన్ని నిర్మిచలేదని కనుక అమ్మే అధికారం వారికి ఏక్కడదని ఆమె ప్రశ్నించారు. ఎన్నికల వాగ్దానం లో ప్రజలకు మంచిరోజులను అందిస్తానని గద్దెనెక్కి అంబానీకి, అదానీకి వూడిగం చేస్తున్నారని ఆమె ఆరోపించారు. ప్రజలకు సేవ, సంక్షేమం అందిచాలి అంటే డబ్బుకావాలి ఇలా వీటిని అమ్ముకుంటు పోతే ఎక్కడ నుంచి ఆదాయం వస్తుందని ఆమె అన్నారు. కనుక వీటిని కాపాడుకోవడానికి రాష్ట్ర లోని 40 వేల మంది ఆశా కార్యకర్తలు మీ పోరాటానికి మద్దతుగా ఉంటామని ఆమె తెలిపారు. ఏఐకెఎంకెఎస్ కో కన్వీనర్ శ్రీమతి సింహాద్రి ఝాన్సీ మాట్లాడుతూ ఢిల్లీలో రైతాంగం తమకు గల న్యాయమైన హక్కుల కోసం పోరాటం చేస్తున్నమని ఆమె అన్నారు. అలాగే విశాఖ స్టీల్ ప్లాంట్ మనుగడకోసం స్టీల్ కార్మికవర్గం, అధికారులు ఐక్యంగా పోరాడుతున్నారని ఆమె వివరించారు. ఈ నేపథ్యంలో అంతిమంగా విజయం మన పక్షనికి రావాలంటే ప్రజలు, కార్మికులు, రైతులు ఐక్యంగా ఉండి మన పోరాటాలతో ప్రతిఘటించాలని ఆమె పిలుపునిచ్చారు. బొబ్బిలి కలాసీ సంఘం, ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం సహాయ కార్యదర్శి శ్రీ డి. వర్మ మాట్లాడుతూ ప్రజాఆగ్రహానికి రాజ్యులు తల్లక్రిందులు అయినాయని మనకు చరిత్రలో ఎన్నో ఉన్నాయని ఆయన అన్నారు. కానీ పాలకులు ఇదే శాశ్వత అని భ్రమిస్తే వాటిని తోలగించి తగిన గుణపాఠం చెబుతామని ఆయన స్పష్టం చేశారు. విశాఖ ఉక్కు ను ఎవడైనా చూచినా వాడిని కాలగర్భంలో కలిపే విధంగా తమ పోరాటాన్ని ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈరోజు జరిగిన దీక్షలో విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ సభ్యులు శ్రీ పి. శ్రీనివాసరాజు, మురళీరాజు, వరసాల శ్రీనివాస్, సిహెచ్. సన్యాసిరావు, కామేషు, కో కన్వీనర్ శ్రీ గంధం వెంకట్రావు, కె. సత్యనారాయణ రావు తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## తిరుపతి ఉప ఎన్నికలో 3 లక్షల మెజార్టీ సాధిస్తాం

(మొదటిపేజీ తరువాయి)

ఎన్నికలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా కొన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతి కార్పొరేషన్, మున్సిపాలిటీలలో ఇద్దరు డిప్యూటీ మేయర్లు, వైస్ చైర్మన్లను నియమిస్తామని, ఇందుకు అవసరమైన ఆర్డినెన్స్ తీసుకురాబోతున్నట్లు మంత్రి పెద్దిరెడ్డి చెప్పారు.

## తిరుపతి, సాగర్ ఉప ఎన్నిక షెడ్యూల్ విడుదల

(మొదటిపేజీ తరువాయి)




సాగర్ ఉప ఎన్నికకు సైతం ఆరోజే షెడ్యూల్ ప్రకటిస్తారని భావించినా, ప్రత్యేకంగా ఈసీ నేడు రిలీజ్ చేసింది. ఇక అసోంలో మూడు విడతల్లో(126 స్థానాలు– మార్చి 27, ఏప్రిల్ 1, 6వ తేదీల్లో) తమిళనాడులో ఏప్రిల్ 6న ఒకే విడతలో(234 స్థానాలు), కేరళలో సైతం ఒకే విడత(140 స్థానాలు– ఏప్రిల్ 6)లో పోలింగ్ జరుగనుండగా, పశ్చిమ బెంగాల్లో మాత్రం (294 స్థానాలు) మొత్తం 8 విడతల్లో ఎన్నికలు జరగనున్నాయి. మార్చి 27, ఏప్రిల్ 1, 6, 10, 17, 22, 26, 29 తేదీల్లో అక్కడ పోలింగ్ చేపట్టనున్నారు. ఇక కేంద్ర పాలిత ప్రాంతమైన పుదుచ్చేరి(30 స్థానాలు)లో ఏప్రిల్ 6వ తేదీన పోలింగ్ జరుగనుంది. అయితే అన్నిచోట్లా ఫలితాలు మాత్రం మే2నే తేలనున్నాయి.

## డీవిసి కాలని విద్యార్థులకు కోవిడ్ పరీక్షలు



**పొన్నూరు, ప్రజాపాలన ప్రతినిధి :** పొన్నూరు డీవిసి కాలనిలో మంగళ వారం 57 మందికి కరోనా పరీక్షలు చేశామని డాక్టర్ పి.రత్నబాబు తెలి పారు. స్థానిక నిడుబ్రోల లోని ప్రభుత్వ వైద్యశాల్లో ఆయన మంగళవారం మాట్లాడుతూ డీవీసీ కాలనీలోని ప్రాథమిక పాఠశాల్లో చదువుతున్న 54 మంది విద్యార్థులకు, 3 టీచరకు కరోనా పరీక్షలు చేశామన్నారు. పట్టణం లోని ప్రజలు కరోనా వైరస్ తో భయపడాల్సిన అవసరం లేదన్నారు. కరోనా వైరకు ప్రభుత్వం టీకా వాడుకలోకి తీసుకు వచ్చిందన్నారు. పట్టణంలో మంగళవారం మొత్తం 129 మందికి వ్యాకిన్ ఇచ్చామన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి నోటీ సులు ఇవ్వడాన్ని మాజీ ఎమ్మెల్యే, తంగిరాల సౌమ్య ఖండన



**నందిగామ, మార్చ్16 ప్రజాపాలన ప్రతినిధి :** మాజీ ముఖ్యమం త్రి చంద్రబాబు నాయుడుకి నోటీ సులు ఇవ్వడాన్ని మాజీ ఎమ్మెల్యే, తంగిరాల సౌమ్య ఖండించారు ఈ విషయం మీద తన కార్యాలయంలో ఒక ప్రకటనలో మాట్లాడుతూ కేవలం కక్ష్య సాధింపు కోసమే చంద్ర బాబు నాయుడుకి నోటీసులు ఇచ్చారని ఆరోపిం చారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి చంద్రబాబు నా యుడు పైన బురద చల్లాలనే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. తాను జైలుకు వెళ్లాడు కాబట్టి అం దరు జైలుకు వెళ్లాలనే జగన్ ఆలోచన ఏ మాత్రం కరెక్ట్ కాదని సౌమ్య విమర్శించారు. ఆయనకు 10 సెక్ష న్ల కింద నోటీసులివ్వడం, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు లు పెట్టడం దుర్మార్గం అన్నారుఅమరావతిలో ఇన్ సైడర్ ట్రేడింగే జరగనేలేదని గతంలోనే హైకోర్టు స్పష్టంగా తీర్పు ఇచ్చింది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు, అధికా రంలోకి రాగానే 4 వేల ఎకరాల్లో ఇన్ సైడర్ ట్రేడింగ్ జరిగిందని గగ్గోలు పెట్టారు..చివరకు 4 ఎకరాల్లో కూ డా జరిగిందని నిరూపించలేకపోయారన్నారుబాధి తులు ఎవరైనా నేరుగా ఫిర్యాదు చేసివుంటే విచారణ జరిపి చర్యలు తీసుకోండన్నారునేరమే జరగనప్పుడు చంద్రబాబు నాయుడు నేరస్తుడు ఎలా అవుతారన్నారు. గత ఆర్నెళ్లుగా ఇళ్ల స్థలాల పంపిణీ కోసం వేలాది ఎకరాల భూములు సేకరించారు..ప్రభుత్వ తీరుతో తమకు అన్యాయం జరుగుతోందని వంద మంది ద ళితులు ఆత్మహత్యాయత్నం చేశారు. ఈ ఘటనలకు బాధ్యులైన వైసీపీ ప్రభుత్వంపై ఎన్ని కేసులు పెట్టాలి అచ్చెన్నాయుడిని అరెస్ట్ చేశాం. చంద్రబాబునాయు డు పైకేసులుపెట్టామని సంబరబడిపోకండిమీరు ఎ న్నీ వికృత చేష్టలకు పాల్పడినా, దొంగ కేసులు పెట్టి నా, అన్యాయాలు, అరాచకాలు చేసినా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు వెనకడుగు వేసే ప్రసక్తే లేదన్నారు 151 సీట్లతో అధికారంలోకి వచ్చిన మీరు రెండేళ్లలో సాధించిన ప్రగతి ఏమైనా ఉందా అంటే విపరీతంగా అప్పులు చేయడం.మీరా చంద్రబాబు నాయుడు మీద కేసులు పెట్టేదని ఎద్దేవా చేశారు

## దేవస్థానం వార్షిక బహిరంగవేలం పాట



**జగ్గయ్యపేట, మార్చ్16(ప్రజాపాలన ప్రతినిధి) :** మండలంలోతిరుమలగిరి గ్రామములో వేంచేసియున్న శ్రీ వెంక టేశ్వర స్వామి వారి దేవస్తానము యొక్క వార్షిక బ హిరంగావేలం పాటలను ఈ రోజున దేవదాయ శాఖ సహాయ కమిషనర్ వారి ఆదేశముల మేరకు శ్రీ స త్యమ్మ అమ్మవారి దేవస్తానం అంబరుపేట కార్యని ర్వహణాధికారి కె నాగరాజు పర్యవేక్షణ అధికారిగా వేలం పాటలు నిర్వహించగా కొండ క్రింద ఉన్న పూ జల దొడ్డి యందు పూజ సామాగ్రి అమ్ముకోను హక్కు లైసెన్సుకు రూ 585000/– హెచ్చు పాటగా పెనుగం చిప్రోలు వాస్తవ్యులు పి మధుమురళి అను వారు పా డుకొని యున్నారు. మిగిలిన పాటలకు పాటదారులు ఎవ్వరు ముందుకు రానందున పాటలను వాయిదా వేయటం జరిగినది అని ఆలయ సహాయ కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి ఎన్ ఎస్ చక్రధర రావు వారు తెలియజేసియున్నారు.

## ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు



**నందిగామ, మార్చ్16 ప్రజాపాలన ప్రతినిధి :** నందిగామ గాంధీ సెంటర్ లో అమరజీవి విగ్రహానికి ,పార్టీ కార్యాల యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ని వాళులు ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ నిమ్నజాతుల అభివృద్ధికి పొట్టి శ్రీరాములు అం దించిన సేవలు మరువలేనివని ,భాషాప్రయుక్త రాష్ట్రా ల ఏర్పాటు కోసం ఆయన ప్రాణ త్యాగం చేశారన్నారు ,మహాత్మా గాంధీ బోధించిన సత్యం ,అహింస, హ రిజనోద్ధరణ వంటి ఆశయాల కోసం అహర్నిశలు కృషి చేశారని తెలిపారు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మో హన్ రెడ్డి కూడా పొట్టి శ్రీరాములు చూపిన బాటలో నడుచుకుంటూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కి పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి సమర్థవంతంగా అమలు చేస్తున్నారని ,నేటి యువత కూడా అమర జీవి ని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని ఆ యన సూచించారు ,ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# జాతీయ బ్యాంకుల ప్రవేటీకరణను వ్యతిరేకించాలని నరసరావుపేట పట్టణంలో నిరసన ర్యాలీ






నరసరావుపేట. ప్రజాపాలన ప్రతినిధి : యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ పిలుపు మేరకు సోమవారం, మంగళవారం దేశవ్యాప్తంగా 10 లక్షల మంది బ్యాంక్ ఉద్యోగులు ప్రభుత్వ రంగ బ్యాంకుల ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా సమ్మె చేస్తున్నారని అందులో భాగంగానే మంగళవారం నాడు నరసరావుపేట, పరిసర ప్రాంత బ్యాంక్ ఉద్యోగులు నరసరావుపేట ఆరండల్ పేటలోని ఆంధ్ర బ్యాంక్ మెయిన్ బ్రాంచ్ వద్ద జరిగిన కార్యక్రమం లో పాల్గొని తమ నిరసన వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమం లో బ్యాంక్ నాయకులు మాట్లాడుతూ బ్యాంకుల ప్రైవేటీకరణ ను తక్షణమే నిలిపివేయాలని, కార్పొరేట్లకు రద్దు చేసిన రుణాలను వసూలు చేయాలని ,బ్యాంకింగ్ రంగం లోని కార్మిక వ్యతిరేక విధానాలను రద్దు చేయాలని, బ్యాంకులలో అన్ని క్యాడర్స్ లో నియామకాలు జరపాలని, ఉద్దేశ్యపూర్వకంగా బ్యాంకుల రుణాలు ఎగవేసిన వారిని శిక్షించాలి అని తెలిపారు. ఈ సందర్భం గా బ్యాంక్ ఉద్యోగులు అరండల్ పేట యూనియన్ బ్యాంక్ నుంచి ర్యాలీ గా వెళ్లి ప్రజలకు బ్యాంకులను ప్రయివేటు పరం చేస్తే వచ్చే నష్టాలను వివరించారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు, బ్యాంకుల ప్రైవేటీకరణ ను ఉపసంహరించుకోవాలనీ, ప్రజల డబ్బు కు భద్రత కల్పించాలని తదితర నినాదాలతో బ్యాంకు ఉద్యోగులు చేస్తున్న నిరసన కార్యక్రమానికి సిఐటియు జిల్లా ట్రెజరర్ శివ కుమారి,సి ఐ టి యు రొంపిచర్ల మండల కార్యదర్శి సరికొండ వెంకటేశ్వర రాజు, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కామినేని రామారావు, సమైఖ్య ఆంధ్రప్రదేశ్ ముస్లిం జెఏసి రాష్ట్ర కన్వీనర్ యస్ కె.జిలానిమాలిక్, జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకులు సుభాష్ చంద్రబోస్, కౌలు రైతు సంఘం మండల కార్యదర్శి కోండ్రు ఆంజనేయులు, ప్రజానాట్యమండలి పశ్చిమ గుంటూరు జిల్లా కార్యదర్శి తాళ్లూరి పెద్దిరాజు, సిఐటియు మండల అధ్యక్షులు సాల్మన్ రాజు,శిలార్ మసూద్ తదితరులు పాల్గొని బ్యాంకు ఉద్యోగులు చేస్తున్న రెండు రోజుల సమ్మెకు సంఘీభావం తెలియజేశారు. ఈ కార్యక్రమం లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుంచి ఆఫీసర్స్ అసోసియేషన్ జోనల్ సెక్రటరీ శ్రీ శౌరి రెడ్డి పూర్ణచంద్రరావు,బావాజీ,రామకృష, రాజేశ్వరరావు, అనిల్, అంజనీ కుమార్,పద్మజ ,కోటక్ మహీంద్రా బ్యాంక్ నుంచి వెంకటప్పయ్య, ప్రసన్నకుమార్, మరియు ఇతర బ్యాంకుల సిబ్బంది, బ్యాంక్ పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు అమానుద్దీన్, హరనాథ్, పాశం నాగేశ్వర రావు,ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు

# పొట్టి శ్రీరాములు సేవలు చిరస్మరణీయం

## నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు



**నరసరావుపేట. ప్రజాపాలన ప్రతినిధి :** తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ నేతలతో కలిసి అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు. ఈ సందర్భంగా డా.చదలవాడ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రం కోసం 58 రోజుల ఆమరణ నిరాహార దీక్ష చేసి అమరులైన పొట్టి శ్రీరాములు గారు తెలుగువారికి ప్రాతః స్మరణీయుడు. నేడు అమరజీవి జయంతి సందర్భంగా తెలుగువారి కోసం ఒక రాష్ట్రాన్ని సాధించి పెట్టిన ఆ మహనీయుని త్యాగచరితను మననం చేసుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బండరుపల్లి విశేశ్వరావు,పట్టణ ప్రధాన కార్యదర్శి గూడూరు శేఖర్,మండల తెలుగు యువత ఖాసీం,టీడీపీ నాయకులు వల్లెపు నాగేశ్వరరావు, గొట్టిపాటి జనార్ధన్ బాబు,మక్కెన ఆంజనేయులు,పులుకురి జగ్గయ్య, యాడ్స్ వాలి,ప్రసాద్,సుబ్బారావు, బంగారం, మడక ప్రసాద్,నరసింహ రావు,నారాయణ తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు త్యాగం మరువ లేనిది: సర్పంచ్ జ్యోతి



**పెనుగంచిప్రోలు, మార్చ్ 16 (ప్రజాపాలన ప్రతినిధి) :** అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనివని అనిగండ్ల పాడు గ్రామ సర్పంచ్ జ్యోతి అన్నారు, మంగళవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామం వైఎస్ఆ ర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు 120 వ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయన చిత్రపటానికి ఆమె పూలమా లలు వేసి నివాళులర్పించారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ జ్యోతి, బోస్యెట్టి బ్రహ్మయ్య, పంచాయతీ కార్య దర్శి వీరభద్ర రావు, అలీం,గంగురి ప్రసాద్,పిడికిటి కోటేశ్వరరావు,పూట్లా లక్ష్మయ్య,కనకపూడి భాస్కరా వు,నెల్లూరి గోపాలరావు,బోస్యెట్టి ధనకోటేశ్వరా వు ,సచివాలయం సిబ్బంది మరియు వాలెంటీర్స్ పా ల్గొన్నారు.

# ఎవరు ఈ బాల.. ఏమిటి ఈ గోల

- నిత్యం వివాదాలు,మహిళ ఉపాధ్యాయుల పై వేధింపులు
- పోలీస్ కేసులతో రచ్చకెక్కిన సెయింట్ జాన్స్ స్కూల్ కరస్పాండెంట్ అంటోనీ బాల

**పల్నాడు ప్రతినిధి, ప్రజాపాలన :** ఈయన పేరు అంటోనీ బాల పల్నాడు ప్రాంతంలోని ఎంతో ప్రాముఖ్యత గల కారంపూడి సెయింట్ జాన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్. ఈ పాఠశాల కు అంటోనీ బాల కరస్పాండెంట్ గా బాధ్యతలు చేపట్టి దాదాపు 3 సంవత్సరాలు అవుతుంది. ఒకప్పుడు సుమారు 2000 మంది పిల్లలతో కళకళలాడే ఈ పాఠశాల ప్రస్తుతం 700 మంది విద్యార్థులు మాత్రమే ఉన్నారు.. అంటోనీ బాల బాధ్యత లు చేపట్టిన నాటి నుంచి ఈ పాఠశాలలో నిత్యం వివాదాలే గత కరస్పాండెంట్ వద్ద చాలా నమ్మకంగా పనిచేసిన విజయ్ అనే ఉద్యోగిని ఈయన రాకతో తొలగించారు. ఆ తరువాత కొంతమంది ఉపాధ్యాయులకు స్కూల్ పూర్తి బాధ్యతలను అప్పగించారు దీనితో పాఠశాలలో సిబ్బంది మధ్య కొన్నాళ్ళు వివాదం జరిగింది. అంటోనీ బాల మొదటి నుంచి అయనకు వివాదలు అంటే ఇష్టం అని చెప్పవచ్చు. కరస్పాండెంట్ గా పాఠశాలలో లోపాలను గుర్తించి వాటిని చక్కదిద్దాల్సిన అధికారం ఉన్నప్పటికీ ఇక్కడ కరస్పాండెంట్ మాత్రం వివాదాలు సృష్టిస్తారు అన్న ప్రచారం జోరుగా సాగుతుంది. పాఠశాలలో విద్యార్థులు అవసరాలు పట్టించుకోకుండా పాఠశాలకు రాజకీయ నాయకులను పిలిపించుకొని ఎంతో చరిత్ర గల సెయింట్ జాన్స్ పాఠశాలను రాజకీయ కార్యాలయంగా మార్చారన్న విమర్శలు ఇప్పటికి వినబడుతునే ఉన్నాయి. అధికారులంటే భయము లేదు భక్తి లేదు తను చెప్పిందే శాసనంలా అంటోనీ బాల ఒంటెద్దు పోకడకు పోయి తను తోవ్విన గోతిలో తానే పడ్డానన్న చందంగా మారింది ఇక్కడ కరస్పాండెంట్ పరిస్థితి. ఎవరైనా తల్లితండ్రులు ఏదైనా సమస్య మీద కరస్పాండెంట్ ను కలిస్తే తల్లితండ్రులకు సమాధానం ఇవ్వకుండా వారి మీదే గొడవకు దిగటం అంటోనీ బాల కు ఒక అలవాటు. ఇతని వేధింపులు తట్టుకోలేక బయటకు చెప్పుకోలేక పాఠశాలలో పనిచేయలేక ఎంతోమంది మహిళ ఉపాధ్యాయులు పాఠశాల వదిలి వెళ్లారని తెలుస్తుంది. మొదటి నుంచి మహిళలు ఉపాధ్యాయులను మాటల తూటాలతో వేదించటం అలవాటు అని కొందరు సిబ్బంది గునగునలాడుతున్నారు. మరికొందరు ఉపాధ్యాయులు ఈ ప్రబుద్ధుడికి మద్దతూగా ఉంటూ మహిళ ఉపాధ్యాయులను వేదిస్తుంటారు. ఈ కరస్పాండెంట్ వేధింపులు తట్టుకోలేక పాఠశాలలో 12 సంవత్సరాలనుండి పనిచేస్తున్న ఆర్. జయలక్ష్మి అనే మహిళ స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయటంతో పోలీసులు కేసు నమోదు చేశారు.

# సెయింట్ జాన్స్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో కరస్పాండెంట్ అంథోనీ బాల వికృతచేష్టలు

**పల్నాడు ప్రతినిధి, ప్రజాపాలన :** ఆయన స్కూల్ కరస్పాండెంట్ పేరుకి పెద్దమనిషి.. మాటతీరు చండాలం... అసభ్యకర వేధింపులు ఆయన క్రింది స్థాయి మహిళా టీచర్లు అంటే అలుసు...నిత్యం అసభ్యకర పదజాలంతో వారిని వేధిస్తుంటారు. క్రింది స్థాయి ఉద్యోగస్థులు కాబట్టి ఎవరికి చెప్పుకోవాలో అర్థంకాక ఆ మహిళా సిబ్బంది మధనపడుతున్నారు. అసలే స్కూల్ కరస్పాండెంట్ వయసులో పెద్ద వారైనా స్కూల్ కరస్పాండెంట్ అంథోని బాల మరియు మరొక ఉపాధ్యాయుడు క్షిరపాని ఇలా చేస్తుంటే ఎవ్వరికీ చెప్పుకోలేక మహిళా సిబ్బంది మానసికంగా కుంగిపోతున్నారు. తరచుగా కన్నీటి పర్యంతం అవుతున్నారు. ఇదంతా ఎక్కడో కాదండోయ్ గుంటూరు జిల్లా కారంపూడి మండలంలో జరుగుతున్న తంతు...సెయింట్ జాన్స్ స్కూల్ లో పనిచేసే మహిళా టీచర్ల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తూ, అనేక వేధింపులకు పాల్పడుతున్నట్లు అదే స్కూల్ లో పనిచేస్తున్న ఆర్ జయలక్ష్మి స్థానిక కారంపూడి పోలీస్ స్టేషనలో ఫిర్యాదు చేసింది. మహిళా ఉద్యోగుల తప్పు లేకున్నా, ఏదో ఒక సాకుతో తనని దూషించడంతో పాటు ఆరోగ్యం సరిగా లేదనే నెపంతో తనపై స్కూల్ కరస్పాండెంట్ అంథోని బాల, మరో ఉపాధ్యాయుడు క్షిరపాని బలవంతంగా తెల్లకాగితాల పై బలవంతంగా సంతకాలు పెట్టించారాని అంతేకాక కుటుంబ విషయాల్లో కలుగజేసుకొని అసభ్యకరంగా మాట్లాడారని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం మహిళల పట్ల వేధింపులకు గురిచేసిన వారిపై దిశా చట్టం నమోదు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. దీనికి ప్రత్యేకంగా ఒక విభాగం ఏర్పాటు చేసిన ఇలాంటి ప్రబుద్ధులు మహిళల పట్ల వేధింపులకు గురి చేస్తుండటం ఆశ్చర్యకరంగా ఉంది ఇప్పటికైనా అధికారులు, మహిళా సంఘాలు స్పందించి జయలక్ష్మీకు న్యాయం జరిగేలా చూడాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. జయలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పూర్తి స్థాయి విచారణ జరుపుతున్నట్లు ఎస్సై గల్లా రవికృష్ణ తెలిపారు.

# శ్రీ రామా పురపాలక పాఠశాలలో పొట్టి శ్రీరాములు జయంతి



**పొన్నూరు, ప్రజాపాలన ప్రతినిధి :** స్థానిక శ్రీరామ పాఠశాలలో మంగళవారం అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు 120 వ జన్మదినోత్సవం వేడుకలు జరిగినవి. ఈ వేడుకల్లో వైసీపీ సీనియర్ నాయకుడు బొద్దులూరి రంగరావు పాల్గొన్నారు. తొలుత పొట్టి శ్రీ రాములు చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. చిన్నారులకు శ్రీరాములు జీవిత విశేషాలు బోధించారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గేర సంజీవ్ యాజలి అనిల్ బాబు ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.నరేష్ కుమార్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జగ్గయ్యపేటలో...



**జగ్గయ్యపేట, మార్చ్ 16 (ప్రజాపాలన ప్రతినిధి) :** అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి, గౌరవ వందనం చేసిన జగ్గయ్యపేట ఎస్సై చిన్న బాబు, రామరావు మరియు సిబ్బంది

## పొన్నూరులో...




**పొన్నూరు, ప్రజాపాలన ప్రతినిధి :** పొన్నూరు పట్టణం ఐలాండ్ సెంటర్ నందు అమరజీవి పొట్టి శ్రీరాములు గారి 120 వ జయంతి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు విగ్రహానికి పాలాభిషేకం పూలమాలలతో నివాళులర్పించడం జరిగింది. అమ్మ సేవా నిలయం నందు అన్నదాన కార్యక్రమం జరిగినది. ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి బాపనపల్లి ప్రభాకర్ లక్ష్మి .ప్రసాదరావు రావు ఐ వి ఎఫ్ పట్టణ యూత్ అధ్యక్షులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమానికి పట్టణ ఆర్యవైశ్య నాయకులు కార్యకర్తలు ఉమామహేశ్వరరావు నిరంజన్ రావు పోలిశెట్టి సుబ్బారావు భవరిశెట్టి వెంకటేశ్వర్లు పలువురు పాల్గొన్నారు.


# వాడవాడలాపొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు



**పెనుగంచిప్రోలు మార్చి 16 ప్రజా పాలన ప్రతినిధి :** గ్రామపంచా యతీ ఆఫీస్ లో గ్రామ సర్పంచ్ వేల్పుల పద్మ కుమా రి ఆధ్వర్యంలో ఘనంగా పొట్టి శ్రీరాములు120 వ జ యంతివేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా అ యన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలోరాష్ట్ర వైఎస్ఆర్సిపి సీని య ర్ నాయకులు శ్రీ వేల్పుల రవికుమార్ పంచాయతీ ఈవో రాంబాబు మహిళా నాయకురాలు కాకాని ప ద్మ పెనుగంచిప్రోలు గ్రామ యూత్ అధ్యక్షుడు ఓర్సు గోపయ్య వడ్డెబోయిన శివయ్య గౌడ్ మరియు సచి వాలయ సిబ్బంది, వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నా రు.

# పొట్టి శ్రీరాములు సేవలు చిరస్మరణీయం

## మాజీ శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య



**నందిగామ, మార్చ్16 ప్రజాపాలన ప్రతినిధి :** స్థానికగాంధీ సెంటర్ నందు తెదేపా నేతలతో కలిసి అమరజీవి శ్రీ పొట్టి శ్రీ రాములు జయంతిని పురస్కరించుకునిమాజీ శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్యఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రం కోసం 58 రోజుల ఆమరణ నిరాహార దీక్ష చేసి అమరులైన శ్రీ పొట్టి శ్రీ రాములు తెలుగువారికి ప్రాతః స్మరణీయుడు. నేడు అమరజీవి జయంతి సందర్భంగాతెలుగువారికోసం ఒక రాష్ట్రాన్ని సాధించి పెట్టిన ఆ మహనీయుని త్యా గచరితను మననం చేసుకున్నారు.


పూలే - అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS)
అంబేడ్కర్ రాజనీతి మూవ్‌మెంట్ (ARM)
(An Unit of JAC Regn. No. 1047 of 2016)
Central Office: # 6-2-29/3/12, 3rd Floor, Doublat Plaza, Lakdi-Ka-Pool, Hyderabad - 500 004
https://ambedkarrajaneethi.com E-mail : ambedkarrajaneethimovement@gmail.com

ఆశయాలు

ఆత్మ గౌరవ పరిరక్షణే మన లక్ష్యం - రండి కదలిరండి

1. మహిళలందరికీ అన్ని రంగాలలో జనాభా ప్రాతిపదికన 50% రిజర్వేషన్స్ కల్పించుట.
2. మీరెంత జనాభా ఉంటే మీకు అంతే రిజర్వేషన్ అనే నినాదంతో జనాభా ప్రాతిపదికన అన్ని కులాలకు చట్టపరమైన రిజర్వేషన్స్ కల్పించుట.
3 చట్టపరమైన రిజర్వేషన్స్ అమలుకు నోడల్ మానిటరింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయుట.
4. ప్రైవేట్ రంగంలో నడిచే అన్ని సంస్థలలో రిజర్వేషన్ చట్టాన్ని అమలు చేయుట, వాటి వివరాలను సంస్థ నోటీస్ బోర్డులలో పెట్టి సమాచార హక్కు చట్టం (RTI ACT) పరిధిలో ఉంచుట.
5. కులనిర్మూలనలో భాగంగా జనాభా గణనలో "సమతాకులం" అనే పేరు మీద ఒక కొత్త కులాన్ని చేర్చి, వారికి ఆర్థిక, సామాజిక రంగాలలో ప్రాధాన్యతను ఇస్తూ, కులాంతర వివాహం చేసుకున్నవారికి ప్రాణ, ఆస్తి, సామాజిక రక్షణ కల్పించడానికి బాధ్యత వహించడం. కులనిర్మూలన కోసం "సమతా కులమే" ఏకైక కులంగా ఉంచుట.
6. నిరుద్యోగ నిర్మూలన కొరకు 7వ తరగతి నుండి పిజి చేసిన ప్రతి నిరుద్యోగులకు వారికి ఇష్టమైన ఉద్యోగ, వ్యాపార రంగాలలో స్టైఫండ్‌తో కూడిన శిక్షణ అవకాశాలను కల్పించుట.
7. అన్ని ప్రభుత్వ పాఠశాలలను, రెసిడెన్షియల్ స్కూల్స్‌గా మార్చి, అందరికి ఉచిత నిర్బంధ విద్యను అందించుట.
8 రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధరను ముందుగానే ప్రకటిస్తూ, విపత్కర పరిస్థితుల్లో కౌలు రైతు / రైతుకు నష్టపరిహారం చెల్లించుట.
9. భూమి లేని రైతులందరికి నాలుగు ఎకరాల భూమి ఇచ్చుట
10 భారతదేశ ఆర్థిక అభివృద్ధిలో ప్రతిపౌరుడిని భాగస్వామిగా చేస్తూ దేశం వదిలి పారిపోని బహుజనులకు వారి వ్యాపార వ్యవసాయ రంగాలకు గాను రూ. 2,00,000/- (అక్షరాలా రెండు లక్షల రూపాయలను) హామి లేని ఋణాన్ని కేవలం ఆధార్ కార్డు ఆధారంగానే ఇచ్చి, చెల్లింపులనంతరం రెట్టింపు ఋణాలిచ్చి ప్రోత్సాహించుట.
11. రాష్ట్ర ముఖ్యమంత్రి నుండి చిరు ఉద్యోగి వరకు అందరూ విధిగా ప్రభుత్వా ఆసుపత్రిలోనే చికిత్స చేయించుకొనుట.
12. ప్రతి పూరిగుడిసెను విశాలమైన వీదులలో ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పక్కాగృహాలను నిర్మించుట.
13. అన్ని సమస్యలకు మూలకారణం అయిన "మద్యపానాన్ని" పూర్తిగా నిషేదించుట.
14. మతం మారినా కులం మారదు కాబట్టి రాజ్యాంగం కల్పించిన మత స్వేచ్ఛను ఎస్సీలకు వర్తింపచేయుట.
15. కార్మికులకు, కర్షకులకు, వలస కూలీలకు, వ్యవసాయ కూలీలకు, రూ. 50,00,000/- విధిగా జీవిత భీమాను కల్పించుట.
16. కుటీర పరిశ్రమలను పెట్టాలనే ఆసక్తివున్నవారికి మౌళిక వసతులు కల్పించి, వాటిని అద్దెకిచ్చి వారి ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయం కల్పించుట.
17. భూమిలేని ముస్లింలకు, క్రిష్టియన్‌లకు మరియు హిందువులకు ఆయా సంస్థల ఆధీనంలో గల భూములను పంచుట.
18. దేవాదాయ భూములను, భూమిలేని పేద రైతులకు కౌలుకు ఇచ్చుట.
19. రాష్ట్ర పోలీస్ వ్యవస్థను ఒక ప్రత్యేక సంస్థగా రూపొందించుట.
20. ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తెచ్చి నమోదైన ప్రతి ఒక ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా కు చిన్నా పెద్ద తారతమ్యం లేకుండా ప్రపోర్షనేట్‌గా ప్రభుత్వ అడ్వర్టైజ్‌మెంట్స్‌ను ఇచ్చి ప్రోత్సాహించుట.
21. రాజకీయ, వ్యాపార, ఉద్యోగ రంగాలలో లంచం ఇచ్చే అవినీతి పరులను పాము కంటే విషపూరితమైన వ్యక్తిగా భావించుట.
22. ఎన్నికల్లో డబ్బులు పంచే వ్యక్తులను, ఆయా కుటుంబాలను ఎన్నికల్లో పోటి చేయకుండా, పోటీకి అనర్హులుగా ప్రకటించుట. రాజకీయ పార్టీల రిజిస్ట్రేషన్ రద్దు చేయుట.

బహుజన రాజ్యాధికారం తోనే - దేశాభివృద్ధి సాధ్యం.
ఇటువంటి విలువైన అంశాలు ఇంకా ఏవైనా ఉంటే మా దృష్టికి తీసుకురండి.
పూలే-అంబేడ్కర్ రాజ్యాధికార సమితిలో భాగస్వాములుగా చేరేందుకు బహుజనులందరికీ ఆహ్వానం
జై భీమ్,జై పూలే, జై భారత్

ప్రజాపాలన
సంపాదకీయం
బుధవారం 17 మార్చి 2021

# భూటాన్.. ఆదర్శం

దక్షిణాయాదేశమైన భూటాన్ పచ్చని అందాలతో కనువిందు చేస్తుంటుంది. ఆధునికతకు దూరంగా ప్రశాంత జీవనంతో ప్రయాణిస్తుంది. ఆధునికత, హడావిడిలకు ఆ దేశం ఆమడ దూరం. దక్షిణాసియాలోని పేద దేశాల్లో ఒకటిగా దానిని అంతర్జాతీయ సమాజం గుర్తిస్తుంది. అయినప్పటికీ ఆ విషయాన్ని భూటాన్ పట్టించుకోదు. తనదైన తరహాలోనే, తాను నమ్మిన బాటలోనే ముందుకు సాగుతుంది. ప్రక్రతిని, పర్యావరణాన్ని దెబ్బతీసి సాధించేది ఏమీ ఉండదన్నది దాని విశ్వాసం. అన్ని దేశాలు అభివద్ధిని జీడీపీలతో పోల్చిచూసుకుంటే, ఈ చిన్న దేశం మాత్రం ప్రజల సుఖ సంతోషాలతో ప్రగతిని లెక్కిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా పలు దేశాలు కరోనా మహమ్మారితో కుదేలవగా భూటాన్ మాత్రం కరోనా తన ఛాయలకు రాకుండా నిలువరించడం విశేషం. అధునాతన వైద్య సౌకర్యాలు, మౌలిక సదుపాయాలు లోపించినప్పటికి పకడ్బందీ ప్రణాళికతో కరోనాను తరిమి కొట్టడం ప్రశంసనీయం. సుమారు ఏడున్నర లక్షల జనాభా గల దేశంలో జనవరి ఏడున ఒక వ్యక్తి చనిపోయారు. 34 ఏళ్ల ఈ వ్యక్తి కరోనాతో మరణించారని చెబుతున్నప్పటికీ అతను కొంతకాలంగా కాలేయం, మూత్ర పిండాల వ్యాధితో బాధపడుతుండటం గమనార్హం. ఏడున్నర లక్షల జనాభాకు దేశంలో గల వైద్యులు 337 మందే అంటే ఆశ్చర్యం కలగక మానదు. వీరిలో క్రిటికల్ హెల్త్ కేర్ లో శిక్షణ పొందిన వైద్యుడు ఒక్కరే. హెల్త్ కేర్ వర్కర్లు మూడు వేలమందే. ఈ పరిమిత వైద్య సిబ్బందితోనే కరోనా కేసులను866 కు ప్రభుత్వం నియంత్రించగలిగింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ లెక్కల ప్రకారం ప్రజలు, వైద్యుల నిష్పత్తి తగినంతగా దేశంలో లేకపోవడం గమనార్హం. అధునాతన వైద్య వసతులు, సాంకేతిక పరిజానం తమ సొంతమని ఢంకా బజాయించి చెప్పుకునే పాశ్చాత్య దేశాలు, అగ్రరాజ్యమైన అమెరికాసహా అనేక దేశాలు కొవిడ్ నియంత్రణలో తడబడిన వేళ భూటాన్ యావత్ ప్రపంచానికి ఆదర్శంగా నిలిచింది. నిబద్ధత గల నాయకత్వం, పకడ్బందీ కార్యాచరణ, అధికార యంత్రాంగం చిత్తశుద్ధి, ప్రజల సహకారం వల్లే ఈ ఘనతను సాధించింది బుల్లి దేశమైన భూటాన్. ప్రధానమంత్రి లోటే త్సెరింగ్ స్వయంగా ఫిజీషియన్ కావడంతో పరిస్థితి తీవ్రతను గుర్తించి రంగంలోకి దిగారు. పని ఒత్తిడిలో ఇంటికి వెళ్లే తీరిక లేక ఆయన ఒక్కోసారి కార్యాలయంలోనే నిద్రించారు. ఆరోగ్యమంత్రి వాంగ్మో కొన్ని వారాల పాటు ఇంటికెళ్లలేదు. కార్యాలయాన్నే ఇంటిగా మార్చుకుని పనిచేశారు. రాజు జింగ్మే ఖేసర్ ఖే నామ్ జ్యేల్ వాంగ్ ఛుక్ కరోనా బాధితులను ఆదుకునేందుకు ప్రత్యేకంగా ఒక సహాయనిధిని ప్రారంభించారు. ఉపాధి కోల్పోయిన దాదాపు 35 వేల మందికి ఆర్థిక సహాయం అందజేశారు. ప్రభుత్వపరంగా ఎంతవరకు చేయాలో అంతవరకు చేశారు. అందువల్లే అమెరికాలో సుమారు 2.83 లక్షలు, భారత్ లో 1.09 లక్షల కేసులు నమోదు కాగా భూటాన్ ఆ సంఖ్యను 866కు పరిమితం చేయగలిగింది. అదే సమయంలో అమెరికాలో నాలుగు లక్షలకు పైగా, భారత్ లో లక్షన్నర మరణాలు సంభవించగా భూటాన్ లో ఒక్కరే మరణించడం గమనించదగ్గ అంశం. పాలన, అధికార యంత్రాంగాలే కాకుండా ప్రజలు కూడా ఈ విషయంలో ప్రశంసనీయమైన పాత్ర పోషించారు. రైతులు తమ పంట ఉత్పత్తులను విరాళంగా అందించారు. ప్రజలు తమ హోటళ్లను క్వారంటైన్ కేంద్రాల ఏర్పాటు కోసం ఉచితంగా అందజేశారు. ఇక వైద్యుల సేవలను వెలకట్టడం అసాధ్యమని చెప్పడం అతిశయోక్తి కాదు. ఒక్కరి కోసం అందరు, అందరి కోసం ఒక్కరు స్ఫూర్తితో ప్రజలు పనిచేయడం వల్లే కరోనా మహమ్మారిని పారదోగలిగారు. బుల్లి దేశమైన భూటాన్ నుంచి ప్రగతికి మారు పేరని భుజాలు చరచుకునే దేశాలు స్ఫూర్తి పొందాల్సిన ఆవశ్యకత ఉందనడంలో ఎలాంటి సందేహం లేదు.

# కొబ్బరి వనంలో కాషాయ పవనాలు

భారత దేశంలో అభివృద్ధికి వ్యతిరేకులు ఎవరైనా ఉన్నారంటే వారు వామపక్షాలేనని ఆక్షేపించింది ఎవరో తెలుసా? మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్. 2009 ఎన్నికల ప్రచారంలో ఆయన ఆ వ్యాఖ్య చేశారు. కేరళలో ఎన్నో ప్రాజెక్టులు, పథకాలు అమలు కాకుండా అడ్డుకున్నది ఆ రాష్ట్రంలో అధికారంలో ఉన్న వామపక్ష ఫ్రంట్ ప్రభుత్వమేనని మన్మోహన్ ఆరోపించారు. భూసేకరణ క్రమాన్ని అడ్డుకోకుండా ఉంటే తాను వల్లార్ పదమ్ అంతర్జాతీయ టర్మినల్ ఎప్పుడో ప్రారంభించి ఉండేవాడినని ఆయన అన్నారు. దేశాభివృద్ధికి అవసరమైన భారత్ -అమెరికా అణు ఒప్పందాన్ని అడ్డుకున్నది కూడా వామపక్షాలేనని మన్మోహన్ నిరసించారు. లిక్విడ్ సహజవాయువు ప్రాజెక్టు, శబరిమల మాస్టర్ ప్లాన్ కు అటవీ భూమి సేకరణ, తిరువనంతపురంలో అంతర్జాతీయ విమానాశ్రయం, ఎళిమల వద్ద నావల్ అకాడమీ లాంటి అనేక ప్రాజెక్టులను వామపక్షాలు అడ్డుకున్నాయని ఆయన తీవ్రంగా విమర్శించారు.


వామపక్షాలు అభివృద్ధి నిరోధకులు అన్న విషయంలో ఎవరికీ ఏ సందేహం లేదు. అసలు స్వాతంత్ర్యమే రాలేదని, వచ్చింది బూటకపు స్వాతంత్ర్యమని వారు వాదించిన సందర్భాలున్నాయి. అంతర్జాతీయ విత్తన కంపెనీలకు ప్రయోజనం చేకూర్చేందుకే హరిత విప్లవం ప్రారంభమైందని కూడా వారు విమర్శించారు. కంప్యూటర్ వస్తే దేశంలో ఉద్యోగాలు పోతాయని, జల విద్యుత్ ప్రాజెక్టులు ప్రారంభిస్తే నీరు సారం కోల్పోయి పంటలకు పనికి రాదని వితండ వాదం చేసిన చరిత్ర వామపక్షాలది. అయిదేళ్ల క్రితం కాంగ్రెస్ నేత శశిథరూర్ కూడా ఒక ఇంటర్వ్యూలో వామపక్షాలను అభివృద్ధికి ప్రధాన శత్రువులుగా అభివర్ణించారు. ప్రపంచంలో అన్ని చోట్లా తిరస్కరించిన సిద్ధాంతంతో ఊరేగుతున్న వామపక్షాలు క్రమంగా దేశంలో పనికిరాని రాజకీయ పక్షాలుగా మారిపోవడానికి ఎంతో కాలం పట్టదని ఆయన అన్నారు. వామపక్షాలు పరిశ్రమలను అడ్డుకోవడం వల్ల కేరళలోనే వేలాది మంది యువతీ యువకులు ఉపాధి కోసం ఇతర రాష్ట్రాలు, దేశాలకు వలస వెళుతున్నారని శశిథరూర్ విమర్శించారు.

15వ ఆర్థిక సంఘం ప్రకారం దేశంలో అన్ని రాష్ట్రాలకన్నా ఎక్కువ నిరుద్యోగం కేరళలోనే ఉన్నది. భారత దేశంలో సగటు నిరుద్యోగ శాతం 6 అయితే అది కేరళలో 11 శాతం. భారీ ఎత్తున అప్పుల మీద మనుగడ సాధిస్తున్న రాష్ట్రం అది. 2021 జనవరి నాటికే కేరళ అప్పులు రూ.37,864 కోట్లు. బడ్జెట్ అంచనాలకంటే 88 శాతం అధికంగా అప్పులు చేసిన రాష్ట్రం కేరళ అని కాగ్ లెక్కలు చెబుతున్నాయి. కేరళ మౌలిక సదుపాయాల బోర్డు పేరుతో రాజ్యాంగ వ్యతిరేకంగా ఎడా పెడా అప్పులు చేసినవైనాన్ని కాగ్ తప్పుపట్టింది. అక్కడ అన్ని ప్రభుత్వ రంగ సంస్థలు తీవ్ర నష్టాలతో నడుస్తున్నాయి. ఎఫ్ఆర్‌బిఎం చట్టం విధించిన రుణపరిమితిని కేరళలో పలు సార్లు ఉల్లంఘించారు. అసలు ప్రజా ఆస్తుల కల్పనకు తోడ్పడాల్సిన మూలధన వ్యయం కేరళలో మిగతా అన్ని రాష్ట్రాలలో కంటే ఎంతో తక్కువ అని ఎంతమందికి తెలుసు? ప్రజలకు జూదాన్ని అలవాటు చేసి స్థూల దేశీయోత్పత్తిలో అధిక శాతం లాటరీలనుంచి ఆర్జిస్తున్న రాష్ట్రం కేరళ అన్న విషయం కూడా తెలుసుకోవాలి. మూడున్నర కోట్ల జనాభా ఉన్న రాష్ట్రంలో ప్రతి వారం ఏడున్నర కోట్ల విలువైన లాటరీ టిక్కెట్ల అమ్మకం జరుగుతుంది! అవినీతి విషయంలో కేరళ మార్క్సిస్టు నేతలు తక్కువ తినలేదు. జాతీయ అవినీతి రికార్డు బ్యూరో లెక్కల ప్రకారం అవినీతిలో కేరళ మూడోస్థానంలో ఉన్నది. ప్రస్తుత కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ గతంలో విద్యుత్ మంత్రిగా ఉన్నప్పుడు కెనడాకు చెందిన ఎస్ఎన్‌సి లవ్లీన్‌కు అక్రమంగా రూ.374 కోట్ల కాంట్రాక్టు ఇచ్చినందుకు సిబిఐ కేసును ఎదుర్కొంటున్నారు. బంగారం స్మగ్లింగ్ కేసులో పెద్ద తలకాయలు బయటపడకుండా ప్రిన్సిపల్ సెక్రటరీని తప్పించారు. మాదక ద్రవ్యాల కేసులో తన కుమారుడు బెంగళూర్‌లో అరెస్టయినందుకు కేరళ సిపిఐ(ఎం) కార్యదర్శి కొడియేరి బాలకృష్ణన్ రాజీనామా చేయవలిసి వచ్చింది. ఆఖరుకు నిరాశ్రయులకు ఇళ్లు కట్టించి ఇవ్వాల్సిన వడక్కంచ్చేరి లైఫ్ మిషన్ ప్రాజెక్టులో కూడా భారీ అవినీతి జరిగిందని తెలియడంతో కేరళ హైకోర్టు సిబిఐ విచారణకు ఆదేశించాల్సింది.

కాంగ్రెస్, వామపక్షాలకు ఒక సిద్ధాంతం అంటూ ఏమీ లేదా? అసలు అభివృద్ధిపై ఈ పార్టీల నమూనా ఏమిటి? అవినీతి, అరాచక, వంశపారంపర్య పాలనను అందించిన కాంగ్రెస్ అభివృద్ధి నమూనాను ప్రజలు తిరస్కరించినందువల్లనే నరేంద్రమోదీని ప్రజలు గద్దెనెక్కించారన్న విషయం మరిచి పోరాదు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ సంస్థలకు ధారాదత్తం చేస్తున్నారని, ఈ దేశ ఆర్థిక వ్యవస్థను దిగజారుస్తున్నారని మోదీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పిస్తున్న కాంగ్రెస్‌వామపక్షాలకు అభివృద్ధి గురించి ప్రాథమిక అవగాహన లేదని, వారిది బూటకపు ఐక్యత తప్ప మరేమీ కాదని ప్రజలకు తెలుసు. ప్రభుత్వ రంగ సంస్థలను దిగజార్చడమే కాక, దేశంలో మొత్తం పారిశ్రామికీకరణకు సైంధవుల్లా అడ్డు తగిలిన వామపక్షాల అభివృద్ధి నమూనా సవ్యంగా ఉంటే కేరళ, పశ్చిమ బెంగాల్‌లో ఇవాళ దుర్భర పరిస్థితులు నెలకొనేవి కావు. కేరళలో గత ఫిబ్రవరిలో వేల కోట్లతో ప్రధానమంత్రి ప్రారంభించిన విద్యుత్ పంపిణీ,సౌర విద్యుత్, సమగ్ర కమాండ్ కంట్రోల్ సెంటర్, స్మార్ట్ రహదారుల ప్రాజెక్టులు మోదీ లక్ష్యం అభివృద్ధి మినహా మరేమి కాదని స్పష్టం చేస్తున్నాయి. వందేళ్లకు పైగా చరిత్ర తమకు ఉన్నదని చెప్పుకుంటున్న కాంగ్రెస్ పరిస్థితి కేరళలో ఇవాళ ఎంతో దయనీయంగా ఉన్నది. కాంగ్రెస్‌లో దాదాపు అయిదున్నర దశాబ్దాల రాజకీయ జీవితం కల అత్యంత సీనియర్ నాయకుడు పిసి ఛాకో ఇటీవల పార్టీకి రాజీనామా చేస్తూ కాంగ్రెస్‌లో ప్రజాస్వామ్యం లేదని, అది పూర్తిగా బలహీనపడిందని విమర్శించారు. కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి విజయన్ థామస్ కూడా ఇవే ఆరోపణలు చేస్తూ భారతీయ జనతా పార్టీలో చేరారు. కాంగ్రెస్‌లో నిజాయితీ గల పార్టీ కార్యకర్తలు మనుగడ సాధించడం కష్టం అని ఈ ఇద్దరు నేతలు చెప్పారు. వామపక్షాల అరాచక, అవినీతి పాలన, నాయకత్వ అసమర్థత, ముఠా తగాదాలు, భావ దారిద్ర్యం వల్ల కాంగ్రెస్ బలహీనపడడంతో కేరళలో ప్రజలు క్రమంగా భారతీయ జనతా పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారనడంలో సందేహం లేదు. కొంకణ్ రైల్వే, ఢిల్లీ మెట్రో ప్రాజెక్టుల రూపకర్త, అంతర్జాతీయంగా ప్రసిద్ధి చెందిన ఈ. శ్రీధరన్ లాంటి వారు భారతీయ జనతా పార్టీలో చేరడమే ఇందుకు నిదర్శనం. భారతీయ జనతా పార్టీ అభివృద్ధికి పెద్ద పీట వేస్తుందని, మోదీ కి దేశ ప్రయోజనాలే ప్రదానం అని శ్రీధరన్ అన్నారు. 2015లో కేరళలో జరిగిన స్థానిక ఎన్నికల్లో బిజెపి 13.28 శాతం ఓట్లను సాధించింది. 2016 అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి ఓటు శాతం 14.96 శాతానికి పెరిగింది. 2019 లోక్‌సభ ఎన్నికల్లో బిజెపికి 15.64 శాతం ఓట్లు లభించాయి. పలు ప్రాంతాల్లో హిందువులు మాత్రమే కాదు, ముస్లింలు, క్రైస్తవులు, మహిళలు కూడా బిజెపి పట్ల ఆసక్తి ప్రదర్శించడంలో గత డిసెంబర్‌లో జరిగిన స్థానిక ఎన్నికల్లో 112 మంది ముస్లింలకు, 500 మంది క్రైస్తవులకు బిజెపి సీట్లు ఇచ్చింది. అనేక మునిసిపాలిటీల్లో యుడిఎఫ్, ఎల్‌డిఎఫ్ అభ్యర్థులకు బిజెపి అభ్యర్థులు గట్టి పోటీ ఇచ్చారు. అళపుజా జిల్లాలో వేయి సంవత్సరాలకు పైగా చరిత్ర కలిగిన సెయింట్ జార్జి ఆర్థడాక్స్ చర్చి భారతీయ జనతాపార్టీకి మద్దతు ప్రకటించింది. గత జనవరిలో కేరళకు చెందిన రెండు క్రైస్తవ వర్గాల ప్రతినిధులు ఢిల్లీలో ప్రధాని మోదీని కలిసి తమ సమస్యల గురించి చర్చించారు. 2016లో తిరువనంతపురం జిల్లాలోని నేమం నియోజకవర్గంలో ఖాతాను తెరిచిన బిజెపి ఈ అయిదేళ్లలో దినదిన ప్రవర్ధమానమవుతూ కేరళలోని అన్ని ప్రాంతాల్లో తన ప్రభావం ప్రదర్శించేందుకు సమాయత్తమవుతోంది, కాంగ్రెస్ పూర్తిగా బలహీనం కావడం, వామపక్ష అరాచక, అవినీతి పాలన పట్ల ప్రజలు విసిగిపోవడం బిజెపికి శుభ సంకేతాలు కాక తప్పదు. ఇప్పటికైనా ఈ రెండు పక్షాలు దేశానికి ఏది అవసరమో తెలుసుకుని ప్రవర్తిస్తే అవి కొంతకాలమైనా మనుగడ సాధిస్తాయి.



# వైసీపీకి ప్రతిపక్షం వైసీపీనే



ఏపీలో జరిగిన మున్సిపాల్టీలు, కార్పొరేషన్ ఎన్నికల్లో వైసీపీ సాధారణ ఎన్నికల్లో ఊహకే అందని విజయం ఎలా సాధించిందో ఇప్పుడు కూడా అంతే అప్రతిహత విజయం సాధించింది. ఒక్క తాడిపత్రి మున్సిపాల్టీ మినహా ఏ మున్సిపాల్టీ, ఏ కార్పొరేషన్‌లోనూ టీడీపీ జెండా ఎగరలేదు. పలు చోట్ల వైసీపీ వర్సెస్ వైసీపీ రెబల్స్ మధ్య పోరు జరిగింది. ఈ పోరు మూడు, నాలుగు వార్డుల్లో మాత్రమే జరిగితే ప్రకాశం జిల్లా చీరాల మున్సిపాల్టీలో టీడీపీ మూడో ప్లేస్‌కు వెళ్లిపోతే అక్కడ ఎమ్మెల్యే కరణం బలరాం నేతృత్వంలో వైసీపీ ప్యానెల్ వర్సెస్ మాజీ ఎమ్మెల్యే, చీరాల వైసీపీ ఇన్‌చార్జ్‌గా ఉన్న ఆమంచి కృష్ణమోహన్ ఆధ్వర్యంలోని వైసీపీ రెబల్స్ ప్యానెల్ అన్ని వార్డుల్లోనూ పోటీ పడ్డాయి. మొత్తం 33 వార్డులకు గాను మూడు వార్డులు ఏకగ్రీవం కాగా.. మిగిలిన 30 వార్డుల్లోనే ఎన్నికలు జరిగాయి. ఆమంచి కృష్ణమోహన్ వర్గం 29 చోట్ల రెబల్స్‌గా బరిలో ఉంది. ఈ రోజు ఎన్నికల కౌంటింగ్‌లో చీరాల ఫలితాలు చూసి వైసీపీ వర్గాలు సైతం ఖంగుతిన్నాయిమొత్తం 30 వార్డుల్లో వైసీపీ నుంచి పోటీ చేసిన బలరాం వర్గం 18 వార్డుల్లో విజయం సాధించగా, ఆమంచి ఫ్యానెల్ రెబల్స్ ఏకంగా 14 వార్డుల్లో విజయం సాధించారు. ఇక టీడీపీ వీరిద్దరి మధ్య పోటీతో సగం వార్డుల్లోనే పోటీకి దిగి కేవలం ఒక్క వార్డుతో సరిపెట్టుకుంది. దాదాపు వైసీపీకి సమానంగా 14 వార్డుల్లో గెలిచిన ఆమంచి కృష్ణమోహన్ వర్గం వైసీపీ అభ్యర్థులు అందరూ సాధించిన ఓట్ల కంటే ఎక్కువ శాతం ఓట్లు సాధించింది. వైసీపీ అభ్యర్థులకు 30 వార్డుల్లో కలిపి 21,536 (46.5%) ఓట్లు రాగా, రెబల్ ఫ్యానెల్‌కు 22,080 (47.7%) ఓట్లు వచ్చాయి. ఇక టీడీపీ 2216 ( 4.8 % ) ఓట్లు సాధించగా? బీఎస్పీ 431 ( 1 % ) ఓట్లు సాధించింది. ఈ ఓట్లే చీరాలలో ఆమంచి కృష్ణమోహన్ కి ఉన్న పట్టును, వ్యక్తిగత ఇమేజ్‌ను ప్రూవ్ చేస్తున్నాయి.గత ఎన్నికల్లో ఆమంచి కృష్ణమోహన్ ఇక్కడ ఓడిపోయాక టీడీపీ నుంచి గెలిచిన కరణం బలరాం ఫ్యాన్ కిందకు వచ్చారు. అప్పటి నుంచి నియోజకవర్గంలో రెండు గ్రూపుల మధ్య ఏ మాత్రం పొసగడం లేదు. తాజా ఎన్నికలకు ముందే పార్టీ అధిష్టానం ఆమంచి కృష్ణమోహన్ కి ఎమ్మెల్సీ ఇచ్చి ఆయన్ను పరుచూరు నియోజకవ ర్గానికి పంపాలన్న ప్లాన్ చేసింది. అయితే తనకు పట్టున్న చీరాలను వదులుకునేందుకు ఆమంచి కృష్ణమోహన్ ఏ మాత్రం ఇష్టపడలేదు. ఇక తాజా ఎన్నికల్లో ఆమంచి ఎంత పట్టుబట్టినా జిల్లా మంత్రులు చక్రం తిప్పి బీ ఫామ్‌లు అన్నీ కరణం వర్గానికే ఇచ్చారు. దీంతో ఆమంచి తన ఫ్యానెల్‌తో రెబల్స్‌ను రంగంలోకి దింపగా.. వారు ఏకంగా 14 వార్డుల్లో విజయం సాధించి కరణంకే కాదు? ఆమంచిని సైడ్ చేస్తోన్న జిల్లా వైసీపీ నాయకత్వానికే షాక్ ఇచ్చారు.ఆమంచి కృష్ణమోహన్ కి చీరాలలో పార్టీలతో సంబంధం లేకుండా పట్టు ఉంది. 2014లో నాడు టీడీపీ, వైసీపీ అభ్యర్థులను ఓడించి మరీ ఇండిపెండెంట్‌గా గెలిచారు. ఏదేమైనా చీరాలలో పార్టీ మారినా కరణంకు వైసీపీలో పట్టు చిక్కలేదన్నది తాజా ఫలితాలు స్పష్టం చేస్తున్నాయి. అదే సమయంలో ఈ మున్సిపాల్టీలో వైసీపీ జెండా ఎగరేసినా నిజమైన విన్నర్ ఆమంచి కృష్ణమోహన్ అయ్యారు. మరీ ఈ ఫలితాల తర్వాత అయినా అధిష్టానం చీరాల పగ్గాల విషయంలో పునరాలోచన చేస్తుందా ? లేదా ? అన్నది చూడాలి.

## ఘనంగా శ్రీ పొట్టి శ్రీరాములు 121వ జయంతి వేడుకలు



**బాపట్ల ప్రజాపాలన ప్రతినిధి :** ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర అవతరణకు శ్రీ పొట్టి శ్రీరాములు చేసిన కృషి మరువలేనిదని చందోలు గ్రామపంచాయతీ సర్పంచ్ గౌరీదేవి విజయకుమారి, మునీర్ పేర్కొన్నారు.శ్రీ పొట్టి శ్రీరాములు 121 వ జయంతి వేడుకలను మంగళవారం పిట్టలవానిపాలెం మండల పరిధిలోని చందోలు గ్రామ సచివాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ షేక్ బాజీ, వైఎస్సార్సీపీ రాష్ట్ర మైనార్టీ సెల్ నాయకులు అహ్మద్ హుసేన్, పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాసరావు, వీరేంద్ర, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## "ఘనంగా అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతిరాధాకృష్ణ ఎంపీడీవో" రాధాకృష్ణ ఎంపీడీవో



**బాపట్ల ప్రజాపాలన ప్రతినిధి:**అమరజీవి పొట్టి శ్రీరాములు జన్మదిన సందర్భంగా బాపట్ల మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు అధికారులు సిబ్బంది ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర ఆవిర్భావానికి పోరాడి అమరులైన పొట్టి శ్రీరాములు త్యాగ నిరతి అందరికీ ఆదర్శం గా నిలవాలని, భావి తరాలకు పోరాట స్పూర్తి కలిగించాలి అని కోరారు. కార్యక్రమం లో ఈఓ పి ఆర్ ఆర్ డి అలీషా బాబు, పరిపాలన అధికారి భానుసరోజినీ, సిబ్బంది పాల్గొన్నారు

## పొట్టి శ్రీరాములు సేవలు చిరస్మరణీయం



**కారంపూడి, ప్రజాపాలన ప్రతినిధి :** పట్టణంలోని స్థానిక గాంధీబొమ్మ సెంటర్లో గాంధీ విగ్రహం వద్ద గల పొట్టిశ్రీరాములు 120 వ జయంతి సందర్భంగా ఆర్యవైశ్య సంఘం నాయకులు ముందుగా పొట్టి శ్రీరాములు విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలదండలు వేసి నివాళులర్పించారు ఆర్యవైశ్య సంఘం నాయకులు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రం కోసం 58 రోజుల ఆమరణ నిరాహార దీక్ష చేసి అమరులైన శ్రీ పొట్టి శ్రీరాములు గారు తెలుగువారికి ప్రాతః స్మరణీయుడు.నేడు అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా తెలుగువారి కోసం ఒక రాష్ట్రాన్ని సాధించి పెట్టిన ఆ మహనీయుని త్యాగచరితను మననం చేసుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మరియు ఆర్యవైశ్య యువజన సంఘం నేతలు పాల్గొన్నారు.

## చెరకును ఫ్యాక్టరీకి తోలకుంటే ఆత్మహత్యే శరణ్యం

### లబోదిబో మంటున్న చెరకు రైతు



ఘంటశాల, ప్రజాపాలన: చెరకును యాజమాన్యం ఫ్యాక్టరీకి తోలి ఆదుకోక పోతే ఆత్మహత్యే శరణ్యమనీ కౌలు రైతు పులి వెంకటేశ్వరరావు మంగళవారం ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. వివరాల్లోకి వెళితే మండల పరిదిలోని చిలకపూడి గ్రామానికి చెందిన ఫిబ్రవరి నెల 19 వ తారీకు నుంచి ఈ నెల 10 వ తారీకు వరకు కౌలు రైతు వెంకటేశ్వరరావు, యాజమాన్యం సంయుక్తంగా 3.30 ఎకరాల్లో చెరకును మనుషులతో నరకించి ఫ్యాక్టరీకి తోలటం జరిగింది. 10 వ తారీకుతో ఫ్యాక్టరీని నిలుపుదల చేయటంతో జిల్లాలోని లక్ష్మీపురం, ఉయ్యూరు చెరకు ఫ్యాక్టరీలు మూసివేయటంతో ఇంకా 2.60 ఎకరాల్లోని చెరకు అలాగే నిలిచి పోవటంతో యాజమాన్యం మాకు సంబంధం లేదనీ, తెలంగాణాలోని ఖమ్మం జిల్లాలో మదిరి చెరకు ఫ్యాక్టరీకి తోలుకోవాలనీ సూచించటం జరిగింది. దీంతో కౌలు రైతుకు టన్నుకు ఇచ్చేది రూ–3,100 వేలు అయితే.. మదిరి తోలటానికి రవాణా చార్జీలు రూ 2500 వేలు అవుతాయనీ , ఫ్యాక్టరీ యాజమాన్యం రవాణా భరాయిస్తే మనుషులతో చెరకు కొట్టించి తోలతానీ చెప్పినా, రవాణా ఇవ్వటం కుదరనటంతో దిక్కుతోచని స్థితిలో ఉన్నాననీ ఆవేదన చెందుతున్నాడు. ఇప్పటికే ఎకరాకు రూ 40 వేల పెట్టుబడి పెట్టి అప్పులకు వడ్డీకట్టలేని స్థితిలో ఉన్నాననీ, ఈ చెరకు యాజమాన్యం తోలక పోతే ఆత్మహత్యే శరణ్యమనీ , యాజమాన్యం ప్రోత్సాహంతోనే ఈ చెరకు వేయటం జరిగిందనీ, ఈ చెరకు తోలే బాధ్యత పూర్తిగా ఫ్యాక్టరీ యాజమాన్యమేననీ ఆనాడు చెప్పటంతోనే ఈ చెరకు వేసాననీ, వేరే పంట వేసుకునే వాడిననీ, నన్ను ఈ రకంగా ఇబ్బందులకు గురిచేస్తే పెట్టుబడికి తీసుకొచ్చిన డబ్బులకు వడ్డీలు కట్టలేక, ఫ్యాక్టరీ ముందే పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకోవలసి వస్తుందనీ, నా చెరకు ఫ్యాక్టరికీ తోలి నన్ను యాజమాన్యం ఆదుకోవాలనీ కౌలు రైతు పులి వెంకటేశ్వరరావు ఫ్యాక్టరీ యాజమాన్యాన్ని కోరుతున్నాడు

# ప్రభుత్వం తరపున అమరజీవి జయంతి చేయాలన్న నిర్ణయం ఆనందదాయకం

### యువశక్తి విభాగం రాష్ట్ర గౌరవఅధ్యక్షులు ప్రత్తి వెంకటసుబ్బారావు

### ఘనంగా అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి



చీరాల(ఒంగోలు) : రాష్ట్ర ప్రభుత్వం తరుపున అమరజీవి జయంతి కార్యక్రమం చేయాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిర్ణయం ఆనందా యకంగా ఉన్నది అని యువశక్తి విభాగం రాష్ట్ర గౌరవఅధ్యక్షులు ప్రత్తి వెంకటసుబ్బారావు అన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా, వేటపాలెంలో వాసవీ పరివార్ ఇంటర్నేషనల్, యూత్ పరివార్ ప్రకాశం జిల్లా ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో, అమరజీవి విగ్రహానికి పుష్పమాలంకరణ చేసి, వారి త్యాగాలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వంకా శ్రీనివాసరావు, కార్యదర్శి గొడ వర్తిరామకృష్ణ, కోశాధికారి మరియు పంచాయతీ సభ్యులు ఊటుకూరి కోటిస్వామిగుప్తా పాల్గొన్నారు. కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా యువ శక్తి విభాగం రాష్ట్ర గౌరవఅధ్యక్షులు ప్రత్తి వెంకటసుబ్బారావు పాల్గొని మాట్లాడుతూ, అమరజీవి శ్రీరాములు మహాత్మాగాంధీ, స్వాతంత్ర్య ఉద్యమానికి, ప్రేరోపితుడయ్యి స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొని, పలుమార్లు జైల్ కి వెళ్ళటం జరిగినదన్నారు. హరిజనుల ఆలయ ప్రవేశానికి వారు చేసిన పోరాటంతో దేశవ్యాప్తంగా గుర్తింపు పొంది, గాంధీజీ మెప్పు పొంది సబర్మతి ఆశ్రమం నిర్వాహకులుగా, తదుపరి మహిళలకు విద్యావకాశం కల్పించాలని ఉద్యమించారన్నారు. తదుపరి మద్రాస్ కేంద్రంగా ఏర్పడిన ఆంధ్రరాష్ట్రంని, భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఏర్పాటుకు, 51రోజులు ఆమరణ నిరాహార దీక్షలో పాల్గొని అశువులు బాసినారన్నారు. వారి త్యాగ ఫలితంగా ఏర్పడినదే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం. ఆంధ్రప్ర దేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం తరుపున అమరజీవి జయంతి కార్యక్రమం చేయాలని నిర్ణయం ఆనందాయకంగా ఉన్నది అని , ఈ సందర్భంగా వారికి ధన్యవాదాలు తెలిపారు. గత పాలకులు అమరజీవి త్యాగాలను పరిగణనలోకి తీసుకోలేదన్నారు. కీర్తిశేషులు రాజశేఖరరెడ్డి కూడా అమరజీవి త్యాగాలను గుర్తించి నెల్లూరు జిల్లాకు, అమరజీవి పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాగా నామకరణం చేశారు. ఈ సందర్భంగా కీర్తిశేషులు రాజశేఖరరెడ్డిని కూడా గుర్తుచేసుకొన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు ప్రత్తి శరత్ బాబు, వాసవి ఫ్రెండ్స్ అసోసియేషన్ అధ్యక్షులు దొగుపర్తి శ్రీనివాస్, కొత్త శ్రీనివాసు, లక్ష్మణ స్వామి, వనితావైష్ణవి క్లబ్ అధ్యక్షురాలు చుండూరి గాయత్రి ఆధ్వర్యంలో సునీత, గొడవర్తి అంబికా, గోనుగుంట్ల కల్పన కూడా అమరజీవి జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఆర్యవైశ్యులు, పురప్రముఖులు, రాజకీయనాయకులు గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రసాదరావు తదితరులు పాల్గొని విగ్రహానికి పుష్పమాలంకరణలు చేశారు.తదుపరి జరిగిన ఐక్య సమావేశంలో అనేక మంది పాల్గొని, సమావేశంలో స్వీట్స్ పంపిణీ చేశారు.వనితా వైష్ణవి క్లబ్ వారు, వాసవిలెజెండ్స్ అధ్యక్షులు రామ లింగేశ్వరరావు, వాసవిక్లబ్ గవర్నర్ దొగుపర్తిబాలకృష్ణ, ఉక్కుమనిషి వల్లభాయ్‌పటేల్ కమిటీ, వేటపాలెం కన్వీనర్ దుగ్గిరామచంద్రరావు, ఊటు కూరి సుబ్బయ్యపాలెం మాజీసర్పంచి రాములు, పట్టభద్రులసంఘ సభ్యులు రావిమస్తానరెడ్డి, అబ్రహం, షేక్‌మునీర్ తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ జీవనోపాధికి, మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

### నాబార్డ్ జిల్లా అధికారి వి. వెంకట రమణ

### శిక్షణ పొందిన స్వయం సహాయక సంఘాల మహిళలకు ధృవీకరణ పత్రాల పంపిణీ



**చీరాల(ఒంగోలు) ప్రజాపాలన ప్రతినిధి :** కుటుంబ జీవనోపాధి కి, మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు డైరీ ఉత్పత్తులు, చిరుధాన్యాలు, బిస్కెట్ల తయారీ శిక్షణ కార్యక్రమాన్ని, సద్వినియోగ పరుచుకోవాలని నాబార్డ్ జిల్లాఅధికారి వి. వెంకటరమణ అన్నారు. ప్రొటెక్ట్ ఎన్.జి.వో సంస్థ నిర్వహణలో, ఒంగోలు నాబార్డు వారి సౌజన్యంతో, వేటపాలెం మండలం పాపాయిపాలెం పంచాయతీ వాకావారిపాలెం గ్రామంలో ప్రొటెక్ట్ సంస్థకార్యదర్శి ఎస్.చంద్రారెడ్డి అధ్యక్షతన జరిగిన, డైరీ ఉత్పత్తులు, చిరుధాన్యాల, బిస్కెట్ల తయారీలో, శిక్షణ పొందిన స్వయం సహాయక సంఘాల మహిళలకు, ధృవీకరణ పత్రాల పంపిణీ కార్యక్రమానికి, ముఖ్యఅతిధిగా నాబార్డ్ జిల్లాఅధికారి వి.వెంకటరమణ పాల్గొన్నారు. నాబార్డ్ ఒంగోలు వారి సౌజన్యంతో, ప్రాంతీయ పర్యావరణ అవగాహన అభివృధి శిక్షణకార్యక్రమంలో పాల్గొన్న 30 మంది మహిళలకు, ముఖ్య అతిధిగా పాల్గొన్న నాబార్డ్ జిల్లా అధికారి వి. వెంకట రమణ, గౌరవ అతిధిగా పాల్గొన్న ఎపిఎం బుదాటి శ్రీనివాసులు,లు ధృవీకరణ పత్రాలను అందచేశారు. ఈ సందర్భంగా నాబార్డ్ జిల్లా అధికారి, ఎపిఎం లు మాట్లాడుతూ, చిరుధాన్యాల ఉత్పత్తులకు మార్కెట్లో మంచిడిమాండ్ ఉందన్నారు. వేటపాలెంమండలంలో సుమారు 16,000 లకు పైగా స్వయం సహాయక సంఘాలు ఉన్నాయని, బ్యాంకులో తీసుకున్న అప్పులు సక్రమంగా చెల్లిస్తే, సరైన జీవనోపాధుల ద్వారా మహిళలు కుటుంబ ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ సైంటిస్ట్ డాక్టర్ చెంగల్ రావ్, ప్రొటెక్ట్ సంస్థకార్యదర్శి ఎస్.చంద్రారెడ్డి, కోఆర్డినేటర్ ఎం.శ్రీరామమూర్తి, ట్రైనర్ ఎం మహేశ్వరీ, కార్యవర్గ సభ్యులు ఎం.రత్నకుమారి,శివ పార్వతి, స్వయం సహాయక సంఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రేపు నిరాహారదీక్ష




**కర్నూలు ప్రజాపాలన న్యూస్:** రాయలసీమ యూనివర్సిటీ హాస్టల్స్ ప్రారంభించి,ఆఫ్ లైన్ తరగతులు ప్రారంభించాలని కోరుతూ,అదేవిధంగా హైకోర్టు తీర్పును గౌరవిస్తూ నిబంధనలకు విరుద్ధంగా నియమింపబడ్డ ప్రొఫెసర్లను తొలగించాలని డిమాండ్ చేస్తూ రాయలసీమ యూనివర్సిటీ లో ఈనెల18వతేదీన ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో లినిరాహారదీక్షలి చేస్తున్నట్లు ఎస్ఎఫ్ఐ యూనివర్సిటీ కార్యదర్శి రామకృష్ణ తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తు కపడటానికై జరిగే ఈమహా యుద్ధంలో ప్రతి రాజకీయ, ప్రజా సంఘాల వారు పాల్గొని విద్యార్థులకు అండగా ఉండాలని కోరారు.

## బీజేపీ ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలు మానుకోవాలి




**చీరాల(ఒంగోలు), ప్రజాపాలన ప్రతినిధి :** బ్యాంక్లు ప్రజలకు,ప్రభుత్వానికి మధ్య వారధిలా ఉంటాయని, ఇప్పటికే కొన్నిబ్యాంకులను ప్రయివేటుపరం చేశారని,ఈ ప్రయివేటికరణ విధానం వల్ల అనేకమంది ఉద్యోగులు వీధిన పడి,దేశంలో నిరుద్యోగ స్థాయి కూడ పెరుగుతుందనిఇప్పటికైనా బీజేపీ ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలు మానుకోవాలని నాయకులు హితవు పలికారు.చీరాలలో విశాఖ ఉక్కు,బ్యాంకులను ప్రయివేటికరణ చేయడాన్ని నిరసిస్తూ ఏఐటీయూసీ,ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ అధ్యక్షులు ఎ. బాబు రావు, రాష్ట్రచేనేత జనసమాఖ్య నాయకులు మాచర్ల.మోహన్‌రావు,వీరనాగేశ్వరరావు, బిసిఫెడరేషన్ నాయకులు ఊటుకూరివెంకటేశ్వర్లు, బీరక పరమేష్, ఐఎఫ్‌టియు(ఎన్) నాయకులుయన్.సుబ్రహ్మణ్యం,సుబ్బారావు, ఎరుకులహక్కులపోరాటసమితి నాయకులు మోహన్‌కుమార్ ధర్మ, బియస్‌పి నాయకులు కుంచాలపుల్లయ్య, సిపిఐనాయకులు యన్.ఇసాన్‌బుల్, పున్నారావు, దుర్గాప్రసాద్, శివ, రిటైర్ పోస్టల్‌యూనియన్ నాయకులు కుమార్, ఆనంద్, రహీమ్, బ్యాంకు ఉద్యోగులు జి.దీవెనబాబు, కిషోర్, కాలేషా, శ్రీనివాసరావు, టి.బ్రహ్మయ్య, యం.వి.కోటేశ్వరరావు శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో పొట్టి శ్రీ రాములు జయంతి



**నరసరావుపేట. ప్రజాపాలన ప్రతినిధి :** ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ఆమరణ నిరాహారదీక్ష చేసి ప్రాణాలు అర్పించిన మహనీయుడు అమరజీవి పొట్టి శ్రీరాముల అని నరసరావుపేట బిజెపి పట్టణ అధ్యక్షుడు రంగిశెట్టి రామ కృష్ణ అన్నారు. మంగళవారం అమరజీవి పొట్టి శ్రీరాములు 121 వ జయంతిని పురస్కరించుకుని స్థానిక మల్లమ్మ సెంటర్లోని భారతీయ జనతాపార్టీ పట్టణ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు రంగిశెట్టి రామకృష్ణ ఆధ్వర్యంలో అమరజీవి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు మాట్లాడుతూఒక సాధారణ కుటుంబం లో జన్మించి గొప్ప స్ఫూర్తి దాయక జీవితం గడి పిన పొట్టి శ్రీరాములు తెలు గువారందరికి చిరస్మరణీ యులని, అమరజీవి శ్రీ పొట్టిశ్రీరాములు ఒక్క ఆంధ్రరాష్ట్రం కోసం మాత్రమే కాక దేశ స్వాతంత్ర్య సమపార్జనకు అనేక మార్లు నిరాహారదీక్ష లు చేయడం జరిగినదని అన్నారు. అంతకముందు 1928 లో ప్రత్యేకరాష్ట్రం కోసం నిరాహారదీక్ష చేసినప్పుడు గాంధీజీ మాటకు విలువిచ్చి విరమించారని, అస్పృశ్యత,వివక్షలకు వ్యతిరేఖంగా మద్రాసులో నిరాహారదీక్షచేసి ప్రతివారం కలెక్టర్లు ఈ విషయంపై సమీక్ష జరిపేటట్లు, దళితులంతా దేవాలయాలే కాకుండా ఎక్కడకైనా ప్రవేశించవచ్చు ,,అనే ప్రభుత్వ ఉత్తర్యులు తెచ్చారని గాంధీజీ స్వయంగా శ్రీరాములకు స్వాతంత్ర్యానంతరం వెంటనే తెలుగురాష్ట్రం ఇప్పిస్తానని వాగ్ధానం చేసారు. స్వాతంత్ర్యానంతరం మరిచిపోయారు.. తప్పని పరిస్థితులలో అమరణదీక్షకు దిగారు. భాషా ప్రయుక్త రాష్ట్రాలను ఏర్పాటుచేయాలన్న ఆయన సంకల్పం, తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రము కావాలన్న ఆయన దీక్ష మృత్యువును కూడా లెక్కచేయలేదని, ఈనాడు తెలుగువారందరం ఒక రాష్ట్రం గా ఉన్నామంటే ఆయన చేసిన త్యాగఫలితమే అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కాకుమాను కోటేశ్వరరావు, నాగసరపు బాబు, తవ్వా మల్లికార్జున్,శ్రీ జన్నాబట్ల ఆదిత్య,బీజేపీ బాషా, పెనుగొండ హనుమంతరావు, మోటపోతుల పెద్దబాబు,యువమోర్చా దారా గుప్తా, పేర్ల శివరామకృష్ణ, శిఖినం అనిల్ ప్రభుదాస్ మరియు పట్టణ ప్రధాన కార్యదర్శి తాడువాయి సతీష్ పాల్గొన్నారు.

## తోటి విద్యార్థికి ఆర్థిక సహాయం



**కారంపూడి, ప్రజాపాలన :** మండలం లోనీ ఒప్పిచెర్ల గ్రామంలో మండల ప్రాథమిక పాఠశాల లో నాలుగో తరగతి చదువుతున్న వంకాయలపాటి శ్రీరామమూర్తి కుమార్తె వంకాయలపాటి భువనేశ్వరి అనే విద్యార్థిని తనతో పాటు అదే స్కూల్లో చదువుకుంటున్న మాదల శ్రీదేవి అనే విద్యార్థిని అమ్మ నాన్న వదిలేసి వెళ్లిపోవడంతో మాదల శ్రీదేవి తన నాయనమ్మ తాతయ్య దగ్గరే ఉంటూ చదువుకుంటూ ఉంటుంది తన తోటి స్నేహితురాలు మాదల శ్రీదేవి ఆర్థిక కష్టాల గమనించిన వంకాయలపాటి భువనేశ్వరి అమ్మ ఒడి డబ్బులు నుంచి 3 వేల రూపాయలు తీసి తనకి ఆర్థిక సహాయం చేసింది. ఈ విషయం తెలిసిన గ్రామస్తులు స్కూల్ టీచర్లు భువనేశ్వరి ని అభినందించారు.

## విశాఖ ఉక్కు కార్మికులకు మద్దతు తెలియజెయ్యాలి








**విశాఖపట్నం టౌన్ షిప్ మర్చి 16 ప్రజాపాలన ప్రతినిధి :** విశాఖ ఉక్కు కార్మికులు మద్దత్తు తెలియజెయ్యాలిని విశాఖ ఉక్కు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో పార్లమెంట్ మెంబెర్స్ ను న్యూఢిల్లీ ఒక్కో ఒక్కోరిని కలిసి వినత పాత్రులు సమర్పిస్తూ మాయొక్క సమస్యలు పార్లమెంట్ లో మాట్లాడాలిని ఆంధ్రుల హక్కైనా విశాఖ ఉక్కు ప్యాక్టరీని ప్రైవేటీకరణ కాకుండా కాపాడాలి, 100% ప్రై వేటీకరణ చేసితీరుతాం అంటున్న మాటను వెనకు తీసుకోవాలి, విశాఖపట్నం స్టిల్ ప్లాంట్ ను నిర్వీర్యం చేయకుండా ఉమ్మడి రాష్టం ఉన్న సొంత గనులు కేటాయించాలి పార్లమెంట్ లో ఉక్కుకార్మికులు అండగా మీ గొత్తును వినిపించాలిని కోరడం జరిగింది, స్టాండింగ్ కమిటీ సభ్యురాలు అనకాపల్లి ఎంపి బి, సత్యవతి విశాఖపట్నం ఎంపి, ఎం వి వి సత్యనారాయణ, శ్రీకాకుళం ఏంపి, కె, రాంమోహన్ నాయుడు కలవడం జరిగింది. విశాఖ ఉక్కు కమిటీ నాయకులు జె, అయోధ్య రామ్, జె, సింహాచలం, బొడ్డు పైడిరాజు, పాల్గొన్నారు

## ఘనంగా కాన్షీరాం జయంతి



**విశాఖపట్నం మర్చి 16 ప్రజాపాలన ప్రతినిధి :** విశాఖపట్నం గోపాలపట్నం ఏరియా మాన్యవార్ శ్రీ కాన్షీరాం గారి 87వ జయంతి సందర్భంగా విశాఖ రత్న,ఉత్తరాంధ్ర దళిత నాయకులు పి.ఆదినారాయణ గారి ఆధ్వర్యం లో గోపాల పట్నం కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఆదినారాయణ మాట్లాడుతూ అంబేద్కర్,పూలే వారసత్వాన్ని ఉనికిపుచ్చుకొని దళితులకు రాజ్యధికారాన్ని సంపాదించిన కాన్షీరాం గారిని ఇలా స్మరించుకొవడం ఎంతో ఆనందదాయకం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దళిత రత్న కడితి సాధూరావు,గౌటివాడ సామ్రాట్ కుమార్,మారేడుబుడి రమేశ్ బాబు,ఎద్దు మహాలక్ష్మి,సురాగాల ప్రసాద్,నందమూరి తిలక్,బాబురావు,నాయుడు,చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

## అమలాపురం మున్సిపల్ పీఠంపై మల్లగుల్లాలు

**అమలాపురం, ప్రజాపాలన ప్రతినిధి :** అమలాపురం మున్సిపల్ ఎన్నికలు తంతు సజావుగానే ముగిసింది. అయితే చైర్మన్ అభ్యర్థి ఎవరు అనే అంశం జిల్లాలోనే హాట్ టాపిక్ గా మారింది...దీంతో అందరి చూపు అమలాపురం మున్సిపాలిటీ పైనే పడింది.. ఇక విషయానికి వస్తే అమలాపురం మున్సిపాలిటీ చైర్మన్ జనరల్ మహిళకు కేటాయించగా పార్టీలో సీనియర్ గా ఉన్న శెట్టిబలిజ సామాజికవర్గానికి చెందిన నాయకులు ఇద్దరూ పోటీ పడ్డారు. దీనిలో 11వ వార్డు నుండి వాసంశెట్టి కృష్ణ కుమారి ఏకగ్రీవం కాగా, 15వ వార్డు నుండి మాజీ ఎమ్మెల్యే కుడుపూడి చిట్టబ్బాయి కోడలు కుడుపూడి సత్య శైలజ పోటీలో తలపడ్డారు. అయితే చైర్మన్ పీఠానికి అడ్డు తగులుతుందని 15వ వార్డు నుండి పోటీ చేసిన మాజీ ఎమ్మెల్యే కుడుపూడి చిట్టబ్బాయి కోడలు కుడుపూడి సత్య శైలజను వాసంశెట్టి కుటుంబీకులు పరాజయం పాలుచేశారంటూ చిట్టబ్బాయి,వారి కుటుంబీకులు, అనుచరులు తమ పార్టీలో ఉంటూనే తమ ఓటమి పాలు చేసిన వారికి చైర్మన్ పీఠం ఎలా ఇస్తారు అంటూ...మంత్రి విశ్వరూప్ ను నిలదీయడంతో విశ్వరూప్ ఈ పంచాయతీని సీఎం క్యాంపు కార్యాలయానికి చేర్చారు. ఇదిలా ఉంచితే అమలాపురంలో రెండు కులాలను రెచ్చగొట్టేవిధంగా ఆడియో వాయిస్ లు సోషల్ మీడియాలో హల్చల్ చేసాయి..దింతో కోనసీమలో రాజకీయ ఉత్కంఠ ఏర్పడింది. సొంత పార్టీ అభ్యర్థులను ఓడించడం..ఆడియో లికులపై, సోమవారం ఇరువర్గాలు తాడేపల్లి లో వై.వి.సుబ్బారెడ్డి ని కలిసి ఒకరిపై ఒకరు ఫిర్యాదు చేసుకున్నారు. సీఎం జగన్ కు వివరిస్తానని హామీ ఇవ్వడంతో ఒక వర్గం వెనుతిరిగింది. మరో వర్గం పార్టీలో తమకు తీవ్ర అన్యాయం జరిగిందని పార్టీకి వెన్నుపోటు పొడిచిన వ్యక్తులకు చైర్మన్ పీఠం ఇస్తే సహించబోమని దీంతో పార్టీలో చీలికలు ఏర్పడతాయని గట్టిగానే హెచ్చరించారు. అమలాపురంలో శెట్టిబలిజ సామాజికవర్గానికి కాకుండా కాపు సామాజిక వర్గానికి చెందిన సుంకర పార్వతి కి ఇవ్వాలని మాజీ ఎమ్మెల్యే కుడుపూడి చిట్టబ్బాయి, అనుచరులు గట్టిగానే పట్టుబడుతున్నారు. అయితే ఒకరి పై ఒకరు దుమ్మెత్తి పోసుకుంటూ పార్టీని వీడే అవకాశాలు ఒక వర్గం ఎక్కువగా ఉన్నాయి. ఈ విభేదాలతో మంత్రి పినిపే విశ్వరూప్ కు పెద్ద తలనేప్పుగానే మారాయి. అయితే వీటన్నింటికీ ప్రధాన కారణం ఎన్నికలు కాకుండానే చైర్మన్ అభ్యర్థిని మాజీ ఎమ్మెల్యే కుడుపూడి చిట్టబ్బాయి కుటుంబీకులకు ప్రకటించడంతో అప్పటికే వాసంశెట్టి సత్యం సతీమణి కృష్ణ కుమారికి ఇవ్వాలని పట్టుపడటంతో ఈ వివాదాలు అన్నింటికీ దారి తీశాయి. మంత్రి విశ్వరూప్ చైర్మన్ అభ్యర్థి ప్రకటించకుండా ఉంటే ఇన్ని వివాదాలు వచ్చేవి కావు అని గెలిచిన తరువాత ప్రకటించి ఉంటే బాగుండేదని కోనసీమ రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఇది ఇలా ఉంచితే తమకు చైర్మన్ సీటును కేటాయించేశారంటూ వాసంశెట్టి కృష్ణ కుమారి కుటుంబీకులు ఏర్పాట్లు ముమ్మరం చేసేసారు.

# అంతకంతకు పెరుగుతున్న ఉపాధి బకాయిలు

**కర్నూలు, మార్చి 15, (న్యూస్ పల్స్)** జిల్లా వ్యాప్తంగా ఉపాధి హామీ పనులు చేసిన కూలీల కూలి డబ్బులు సుమారు 5మాసాలుగా అందక లబోదిబోమంటున్నారు. జిల్లాలోని సుమారు 6 లక్షల మందికి పైగా రూ. 26 కోట్ల 95 లక్షలు కూలీ మొత్తాలు అందాల్సి వుంది. ఈ మొత్తం ఉగాది పండుగ లోపైనా వచ్చేనా అంటూ పెద్ద పండుగను సంతోషంగా చేసుకోవడానికి ఉపాధి కూలీలు బిల్లుల కోసం ఎదురుచూస్తున్నారు. పనులు లేని కూలీలకు ఏదో ఒక ఉపయోగకరమైన పని చేయించి ఉపాధి కల్పించాలన్న ఉద్దేశ్యంతో కాంగ్రెస్ పార్టీ హయాంలో ప్రారంభమైన ఉపాధి హామీ నిర్వీర్యమవుతోందన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. జిల్లాలో 10 లక్షల మందికి పైగా జాబ్‌కార్డులున్నప్పటికీ 6 లక్షల 60 వేల మంది ఉపాధి పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. ఉపాధి పనులు కేవలం వంద రోజులు మాత్రమే చేయాల్సి వుండటంతో ప్రతి ఏటా ఏప్రిల్ నుంచి 5నుంచి 6 మాసాల లోపు వంద రోజుల పని దినాలు



పూర్తి చేసి పనిలేక మిన్నకుండిపోవాల్సి వస్తోందని కూలీలు వాపోతున్నారు. చేసిన పనులకు సకాలంలో బిల్లులు అందని పరిస్థితి వుండటంతో ఇతర ప్రాంతాలకు జిల్లా నుంచి వలసలు తప్పడం లేదు. ఉపాధి హామీ ద్వారా జరుగుతున్న నీరు–చెట్టు, సిమెంటు రోడ్ల నిర్మాణాలు తదితరాలకైతే పనుల్లో నాణ్యత లేకపోయినా, కొన్నిచోట్ల అరకొరగా చేసిన పనులకు కూడా కాంట్రాక్టర్‌లకు ముందుగా బిల్లులు మంజూరు చేసినట్లు ఆరోపణలున్నాయి. కానీ భగభగ మండే ఎండలను కూడా లెక్క చేయకుండా రక్తాన్ని చెమటగా మార్చి పనిచేసే కూలీలకు అందించాల్సిన కూలీ మొత్తాలు మాత్రం ఇవ్వడానికి ఆలస్యం చేస్తున్నారని కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లోనూ చేయడానికి పనులు లేక ఊరికే వుంటున్న కూలీలు వేలమంది కనిపిస్తున్నారు. అయితే వంద రోజుల పని దినాలు పూర్తయిన తర్వాత కరవు మండలాలైన పుట్టపర్తి, బుక్కపట్నం, కొత్తచెరువు, ఓబుళదేవరచెరువు, అమడగూరు, రాయదుర్గం, తలుపుల, ధర్మవరం, చెనే?నకొత్తపల్లి, కంబదూరు, గోరంట్ల, గుమ్మగట్ట, పెనుకొండ, బ్రహ్మనసముద్రం, కుందుర్పి మండలాల్లో మాత్రమే మరో 50 పని దినాలు అదనంగా పెంచారు. జిల్లాలోని కొన్ని నియోజకవర్గాలను పరిశీలిస్తే కరవు తాండవిస్తున్న మండలాలనే పక్కనపెట్టి కరవు మండలాల ఎంపికలో కూడా తీరని అన్యాయం జరిగినట్లు, కేవలం కొందరు రాజకీయ నాయకులు చెప్పిన మండలాలనే కరవు మండలాలుగా గుర్తించినట్లు జిల్లా వ్యాప్తంగా కరవుతో కొట్టుమిట్టాడుతున్న పలు మండలాల వాసులు ఆరోపిస్తున్నారు. ఉదాహరణకు పుట్టపర్తి నియోజకవర్గంలోని పుట్టపర్తి, కొత్తచెరువు, బుక్కపట్నం, ఓబుళదేవరచెరువు, అమడగూరు మండలాల్లో అదనంగా 50 రోజుల పని దినాలు పెంచి ఉపాధి పనులు చేయిస్తున్నారు. ఒక్క నల్లమాడ మండలానికి మాత్రం కరవు మండలంగా గుర్తించకపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తున్న పరిస్థితి. పుట్టపర్తి నియోజకవర్గంలోని బుక్కపట్నం చెరువుకి నీళ్లతో నింపారు. దాంతో బుక్కపట్నం, కొత్తచెరువు, పుట్టపర్తి మండలాల్లో భూగర్భ జలాలు బాగా అభివృద్ధి చెంది వ్యవసాయ పనులతో ఉపాధి పొందే అవకాశం వుంది. నల్లమాడ మండలంలోని ఒక్క చెరువు కూడా పూర్తిగా నీళ్లు నిండని పరిస్థితి వుంది. ఇప్పటికే కేవలం వ్యవసాయంతోనే జీవనం కొనసాగిస్తున్న నల్లమాడ మండలంలోని కొన్ని గ్రామాల్లో బోరుబావుల్లో నీళ్లు ఇంకిపోయిన పరిస్థితి వుంది. తాగునీటికి అవస్థలు పడుతున్న గ్రామాలు కూడా మండలంలో వున్నాయి. దాంతోపాటు జీవనోపాధికి అవకాశాలు తక్కువే. అయినా ఎందుకు కరవు మండలంగా గుర్తించలేక పోయారోనని పాలకులు, అధికారులకు మండలవాసులు శాపనార్థాలు పెడుతున్న పరిస్థితి. నల్లమాడను కరవు మండలంగా గుర్తించి వుంటే 50 రోజులు పని దినాలు పెరిగి సుమారు 2 వేల కుటుంబాలకు పైగా ఉపాధి హామీ పనుల ద్వారా లబ్ధి పొంది వుండే వారు. ఇలాంటి మండలాలు జిల్లాలో చాలా వున్నాయనే చెప్పుకోవచ్చు. కేంద్ర ప్రభుత్వం నుంచి యాధావిధిగా ఉపాధి హామీ పనులకు నిధులు ఎప్పటికప్పుడు వస్తుంటే వాటిని రాష్ట్ర ప్రభుత్వం ఇతర పనులకు వినియోగించుకుంటూ కూలీలకు ఇబ్బందిపెడుతున్నారన్న వాదన ఉంది.

# ఎన్నికలు నేర్పించిన పాఠాలు

**విజయవాడ, మార్చి 16, (ప్రజాపాలన ప్రతినిధి) :** ప్రతిపక్షాల ఆశలు ఆవిరైపోయాయి. పురపాలక, నగరపాలక ఎన్నికల్లో కనీస పోటీ ఇవ్వలేక చతికిలపడ్డాయి. పంచాయతీల్లో అయిదో వంతు స్థానాల్లో అయినా తమ పార్టీల సానుభూతిపరులు, మద్దతుదారులు గెలిచారని క్లెయిం చేసుకునే అవకాశం దక్కింది. మునిసిపాలిటీలు, కార్పొరేషన్లలో ఆ ఛాన్సు కూడా మిగలలేదు. గంపగుత్తగా వైసీపీకే కట్టబెట్టక తప్పలేదు. ప్రతి ఎన్నికలోనూ గెలుపోటములు సహజం. దాదాపు రెండేళ్ల పాలన తర్వాత ఇంతటి ఏకపక్ష విజయం అధికార పార్టీ సైతం వూహించలేదు. ఒక్కటంటే ఒక్క మునిసిపాలిటీలోనూ, కార్పొరేషన్ లోనూ ప్రతిపక్ష జెండా ఎగిరే పరిస్థితి లేకపోవడం నిజంగా విషాదవే. వైసీపీ శ్రేణులు, నాయకత్వం సంతోషించవచ్చు. కానీ ప్రజాస్వామ్యానికి మేలు చేసే పరిణామమైతే కాదు. శాసనసభ ఎన్నికల ఫలితాలను మించి అధికార పార్టీ అప్రతిహత విజయాన్ని నమోదు చేసింది. ఎన్నికలకు ముందు డాంబికాలు పోయిన తెలుగుదేశం పార్టీ అన్నిచోట్లా అవమానాలే ఎదుర్కొంది. ఇక బీజేపీ, జనసేన కూటమైతే చెప్పనే అక్కర్లేదు. చాప చుట్టేసినట్లే. అక్కడక్కడ దక్కిన ఒకటి రెండు వార్డులు ఓదార్పునకు మాత్రమే సరిపోతాయి. ఈ చారిత్రక విజయానికి వైసీపీ వ్యూహాలు ఎంతకీలకంగా పనిచేశాయో ప్రతిపక్షాల వైఫల్యాలు అంతే కారణమయ్యాయి.మూడు రాజధానులను తీవ్రంగా వ్యతిరేకిస్తున్న తెలుగుదేశం పార్టీ అనేక సందర్భాల్లో అధికార పార్టీకి సవాల్ విసిరింది. మూడు రాజధానులపై వైసీపీ సభ్యులు రాజీనామాలు చేసి ప్రజాతీర్పు కోరాలనేది టీడీపీ డిమాండ్. అది గొంతెమ్మ కోరిక. మూడు రాజధానులపై రాష్ట్రవ్యాప్తంగా ప్రజా ఉద్యమాన్ని నిర్మించడంలో టీడీపీ విఫలమైంది. అమరావతి సెంటిమెంటును రగిల్చేందుకు ప్రయత్నించినా ఇతర ప్రాంతాల్లో సొంత క్యాడర్ నుంచే మద్దతు లభించలేదు. కనీసం కృష్ణా, గుంటూరు జిల్లాల ప్రజలైనా అమరావతి డిమాండ్ కు మద్దతుగా టీడీపీని బలపరుస్తారని ఆ పార్టీ ఆశించింది. ఈ ఎన్నికతో రాజధాని అంశాన్ని ఎవరూ పెద్దగా పట్టించుకోవడం లేదని తేలిపోయింది. సామాజిక పరంగా బలమైన మద్దతు ఉన్న విజయవాడలోనూ, రాజధాని జిల్లా అయిన గుంటూరు లోనూ కనీస పోటీనివ్వలేక టీడీపీ చతికిలపడిపోయింది. ప్రజల్లో అమరావతి సెంటిమెంటు ప్రభావం చూపి ఉంటే వైసీపీపై కనీస వ్యతిరేకత కనబరిచి ఉండేవారు. శాసనసభ్యులంతా రాజీనామా చేయాల్సిన అవసరం లేదు. ఇప్పుడు ప్రజలిచ్చిన తీర్పు చాలు. మా మూడు రాజధానులకే అనుకూలమని వైసీపీ క్లెయిం చేస్తుంది. అందుకు తగిన నైతిక మద్దతు ఈ మునిసిపోరుతో లభించినట్లే. ఇకపై టీడీపీ ఈ విషయాన్ని రాజకీయాంశంగా చేయకుండా ఉంటేనే ఆ పార్టీకి భవిష్యత్తులో మేలు.విశాఖపట్నానికి కార్యనిర్వాహక రాజదానిని తరలిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. అక్కడి ప్రజలు కోరుకోవడం లేదని టీడీపీ వాదించింది. అంతేకాకుండా శాసనసభ ఎన్నికల్లో టీడీపీకి విశాఖ ప్రాంతంలో బలమైన మద్దతే లభించింది. రాజకీయంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా మారిన తరుణంలో విశాఖ ఉక్కు ఉద్యమం ప్రతిపక్షాలకు అయాచిత వరంగా మారింది. ఉక్కు ఉద్యమం ప్రాతిపదికగా వైసీపికి వ్యతిరేకంగా ప్రజలు తీర్పు ఇస్తారని టీడీపీ ఆశలు పెంచుకుంది. గ్రేటర్ విశాఖలో నెగ్గితే రాజధానిని ప్రజలు తిరస్కరిస్తున్నారని ప్రచారం చేయవచ్చని బావించింది. అయినా విశాఖ ప్రజానీకం ఉక్కు ఉద్యమాన్ని, తెలుగుదేశం వాదనను పట్టించుకోలేదు. ఉక్కు ఫ్యాక్టరీ ప్రయివేటీకరణకు వైసీపీ అంగీకరించిందని పెద్ద ఎత్తున ప్రచారం జరిగినా ఆ పార్టీకే ఓటర్లు పట్టం గట్టారు. దీనివల్ల ఉద్యమానికి కూడా నష్టవే చేకూరింది. ఇకపై వైసీపీ స్టీల్ ప్లాంట్ ఇష్యూను పెద్దగా పట్టించుకోకపోవచ్చు. తాను అనుకున్నదే చేస్తుంది. కేంద్రంతో సయోధ్య కోరుకుంటున్న జగన్ ఉద్యమానికి నీళ్లు వదిలేసే సూచనలు కనిపిస్తున్నాయి. రాజకీయంగా బహిరంగంగా ప్రకటించకపోయినా పరోక్షంగా ఉద్యమాన్ని నీరు కార్చేందుకే వైసీపీ ప్రయత్నిస్తుంది. ఈ ఎన్నికతో ప్రతిపక్షాలు గుణపాఠం నేర్చుకోవాల్సింది ఎంతైనా ఉంది. ప్రధానంగా తెలుగుదేశం పార్టీ. 2019లో వైసీపీ ఘన విజయంతో అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యమాలు, ఆందోళనలకు టీడీపీ తెర లేపింది. కనీసం ప్రభుత్వం కుదుటపడే సావకాశం ఇవ్వలేదు. ప్రతి అంశం నుంచి రాజకీయ లబ్ధి పొందాలని చూసింది. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అంశం, దేవాలయాలపై దాడుల విషయం అన్నిట్లోనూ టీడీపీ సంయమనం కోల్పోయి ప్రజల్లో పలచనై పోయింది. తెలుగుదేశం పార్టీకి ఉన్న లౌకిక ముద్రను పణంగా పెట్టి దేవాలయాల దాడుల అంశాన్ని రాజకీయ మయం చేసింది.

అమరావతి రాజధానిపై రాష్ట్రవ్యాప్తంగా ప్రజల్లో ఎటువంటి సెంటిమెంటు లేదని తెలిసినా అదే విషయాన్ని పట్టుకుని వేలాడింది. వైసీపీ సంక్షేమం, సోషల్ ఇంజినీరింగ్ ద్వారా పటిష్టమైన పునాదులు వేసుకుంది. దానిని గుర్తించి ప్రత్యామ్నాయ ప్రణాళికలు తయారు చేసుకుని ఉండాల్సింది. ఆ దిశలో ఆలోచన చేయకుండా ఎప్పుడు ఎన్నికలు జరిగినా తమను అధికారంలోకి తేవడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారనే భ్రమలకు లోనైంది తెలుగుదేశం. అనుకూల మీడియా ప్రచారంతో కళ్లకు గంతలు కట్టుకుంది. బీజేపీ, జనసేన కూటమి కూడా తమ బలంపై అతిగా అంచనాలు వేసుకుంది. ఉభయగోదావరి, విశాఖ, చిత్తూరు, అనంతపురం, నెల్లూరు జిల్లాల్లో జనసేన ప్రభావం బలంగా ఉంటుందని భావించారు. కానీ తునప్పమనిపించింది. కూటమిలో జనసేన తప్పించి బీజేపీ ఆనవాళ్లు పట్టుకోవడమూ కష్టమైపోయింది. మొత్తమ్మీద ఫలితాలు 2024 వరకూ వైసీపీకి ఎదురులేదన్న రాజకీయ వాస్తవాన్ని ఆవిష్కరించాయి. ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు గాను వైసీపీకి మనో ధైర్యాన్ని పెంచాయి.

# త్వరలో సాగర్ ఆయకట్టుకు నీరు

**గుంటూరు, మార్చి 16, (ప్రజాపాలన ప్రతినిధి) :** రెండేళ్లుగా వ్యవసాయ సీజన్లు కోల్పోతున్న నాగార్జునసాగర్ ఆయకట్టు రైతాంగంలో సాగుపై ఆశలు చిగురిస్తున్నాయి.. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌కు నీరందించాలని ప్రభుత్వం సంకల్పించింది. ఎగువన తెలంగాణ రాష్ట్రంతో తలెత్తిన పేచీ కారణంగా ఈ ఏడాది మంచినీటికి అలమటించాల్సిన దైన్య స్థితి నెలకొంది.. ప్రస్తుతం వేసవి ముంచుకొచ్చినా వచ్చే నెల వరకు నీటిని విడుదలచేసే వెసులుబాటు లేదు. సాగర్ కుడి, ఎడమ కాల్వల పరిధిలో సుమారు 10లక్షల హెక్టార్లఆయకట్టు సాగవుతోంది.. కుడి కాల్వ పరిధిలో గత ఏడాది అనధికారిక క్రాప్‌హాలీడే కొనసాగింది.. రబీకి కూడా నీరందలేదు. దీంతో ప్రత్యామ్నాయ పంటలకు ప్రభుత్వం పప్పు?ధన్యాలను సబ్సిడీపై అందించింది. గుంటూరు, ప్రకాశం జిల్లాలో కుడికాల్వ పరిధిలో ఐదు లక్షల హెక్టార్లకు బదులు 50వేల ఎకరాల్లో పప్పు?ధన్యాల సాగు చేశారు. దాళ్వా వరిపంటకు స్వస్తిచెప్పారు. కుడికాల్వ నుంచి 80 టిఎంసిల నీటిని దామాషా ప్రకారం ఏపి వినియోగించుకోవాల్సి ఉంది. ఇందులో 45 టిఎంసిలు మహారాష్ట్ర, కర్నాటక రాష్ట్రాలకు వదలాల్సి ఉంది. జలాశయంలో గరిష్ఠ సామర్థ్యంలో నీరు లేనందున దిగువకు నీటిని విడుదలచేసేదిలే దని తెలంగాణ ప్రభుత్వం తెల్చిచెప్పింది. దీంతో కృష్ణా రివర్‌బోర్డు ఆదేశాల మేరకు తాగునీటి అవసరాలకే నీటిని విడుదల చేశారు. దీంతో ప్రభుత్వం గోదావరి జలాలను నాగార్జునసాగర్ కుడి, ఎడమ కాల్వలతో అనుసంధానం చేసేందుకు కసరత్తు ప్రారంభించింది.. ప్రకాశం బ్యారేజీ ద్వారా కుడి కాల్వకు, పశ్చిమ గోదావరి జిల్లా చింతలపూడి వద్ద నూతనంగా నిర్మించనున్న ఎత్తిపోతల పథకం ద్వారా నూజివీడు, మైలవరం, నందిగామ ప్రాంతాలకు ఎడమ కాల్వ ద్వారా గోదావరి నీటిని అందించే దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. సుప్రసిద్ధ వాప్కోస్ సంస్థ డిజైన్లకు రూపకల్పన చేస్తోంది..పథకం అంచనాలు త్వరలో ఖరారు కానున్నాయి.. గోదావరి మిగులు జలాలు 300 టిఎంసిల మేర సముద్రంలో కలుస్తున్నాయి.. ఈ నీటిని మళ్లించడం ద్వారా సాగర్ ఆయకట్టు పరిధిలో సాగుకు నీరందించాలనేది ప్రభుత్వ లక్ష్యం. కృష్ణాడెల్టాకు గత ఏడాది పట్టిసీమ నుంచి నీరందించడం ద్వారా ఖరీఫ్ గట్టెక్కింది. ఈ ఏడాది వర్షాభావ పరిస్థితులు అధికమవుతాయని వాతావరణ శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. దీంతో సాగర్ ఆయకట్టుకు సాగునీరందే విషయమై ఒకింత సందేహాలు వ్యక్తమవుతున్నాయి.. గుంటూరు జిల్లాలోని పల్నాడు ప్రాంతం మొత్తం సాగర్ కుడికాల్వ పరిధిలోనే ఉంది. ఈ ప్రాంతానికి నీరందాలంటే పులిచింతల, నాగార్జున సాగర్ మధ్య కాల్వలు అవసరం. ఇందుకోసం స్థల పరిశీలన జరుపుతున్నారు. అయితే కొత్తగా వచ్చే ఎత్తిపోతల పథకాలు, రిజర్వాయర్లు మరో దశాబ్దానికైనా పూర్తికావనే ఆందోళన రైతుల్ని పట్టిపీడిస్తోంది.. ఉన్నతాధికారులు ప్రభుత్వానికి దీనిపై సమగ్ర నివేదిక అందిస్తేకానీ తుది నిర్ణయం తీసుకునే అవకాశంలేదని చెప్తున్నారు.

# అస్సోం, పుదుచ్చేరి పైనే ఆశలు

**న్యూఢిల్లీ, మార్చి 16, (ప్రజాపాలన ప్రతినిధి) :** ఈ ఏడాది ఏప్రిల్, మే నెలల్లో తమిళనాడు, కేరళ, పశ్చిమబెంగాల్, అసోం, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. వీటిల్లో అసోంపైనే భారతీయ జనతా పార్టీ పూర్తిగా శ్రద్ధను కేంద్రీకరించింది. అధికారంలో ఉన్న ఈ ఈశాన్య రాష్ట్రాన్ని కాపాడుకోవడం పార్టీకి కీలకం. ఈశాన్యాన అసోం అతిపెద్ద రాష్ట్రం. దక్షిణాన తమిళనాడు, కేరళల్లో పార్టీకి విజయావకావాలు ఎంతమాత్రం లేవు. ఈ విషయం అందరికీ తెలిసిందే. ఇక బెంగాల్లో పార్టీ బలంగా ఉన్న మాట వాస్తవమే. అయితే మమతను గద్దె దించేంత బలం కాషాయ పార్టీకి లేదన్నది నిజం. ఈ విషయం పార్టీకి తెలియకపోలేదు. పుదుచ్చేరి చాలా చిన్నది. ఇది కేంద్ర పాలిత ప్రాంతం. ఇక్కడ పార్టీ బలం నామమాత్రం. ఎన్నికలు జరగనున్న అయిదురాష్ట్రాల్లో ఒక్క అసోంలోనే భాజపా బలంగా ఉంది, అధికారంలో ఉంది. అందువల్ల ఇక్కడ మళ్లీ గెలవాలన్న లక్ష్యంతో పార్టీ ముందుకు సాగుతోంది. ఈ ఉద్దేశంతోనే ప్రధాని నరేంద్రమోదీ గత 20 రోజుల్లో రెండుసార్లు అసోంలో పర్యటించారు. జనవరి 16న శివసాగర్ జిల్లాలో పర్యటించి గిరిజన రైతులకు పట్టాలు పంపిణీ చేశారు. తాజాగా ఫిబ్రవరి 7న రెండోసారి రాష్ట్రాన్ని సందర్శించారు. తేయాకు తోటలకు పేరుగాంచిన ధెకియాజులి ప్రాంతంలో పర్యటించారు. ఫిబ్రవరి 6న కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ అసోం రాజధాని గౌహతీ నగరాన్ని సందర్శించారు. అభివద్ధి కార్యక్రమాల ప్రారంభం, శంకుస్థాపనలకు వచ్చినట్లు చెబుతున్నప్పటికీ అసలు ఉద్దేశం ఎన్నికలకు పార్టీని సిద్ధం చేయడమేగత ఎన్నికల్లో తొలిసారి కాషాయ పార్టీ విజయ కేతనం ఎగురవేసింది. అప్పట్లో అసోం గణ పరిషత్ (ఏజీపీ), బోడో పీపుల్స్ ఫ్రంట్ (బీ పీ ఎఫ్) తో పొత్తు పెట్టుకుని ఘన విజయం సాధించింది. బీజేపీ 61, ఏజీపీ 13, బీపీఎఫ్ 14 సీట్లు సాధించాయి. ముఖ్యమంత్రి సర్బానంద్ సోనావాల్ నాయకత్వంలోని ప్రభుత్వం గత అయిదేళ్లుగా అధికారంలో కొనసాగుతోంది. ముగ్గురు బోడో మంత్రులు కేబినెట్ లో ఉన్నారు. బోడో ప్రాంతీయ మండలి ఎన్నికల పై భాజపా, బీపీఎఫ్ మధ్య ఇటీవల కాలంలో కాలంలో తేడాలు వచ్చాయి. దీంతో ఈసారి రెండుపార్టీలు విడివిడిగా పోటీ చేయనున్నాయి. ఏజీపీతో మత్రం పొత్తు కొనసాగుతుంది. దీంతోపాటు కొత్తగా ఆవిర్భవించిన యునైటెడ్ పీపుల్స్ పార్టీతో కలసి పోటీ చేయనున్నట్లు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రంజిత్ కుమార్ దాస్ ప్రకటించారు. 2001 నుంచి 2016 వరకు వరుసగా మూడు దఫాలు అధికారంలో కొనసాగిన కాంగ్రెస్ అయిదేళ్ల క్రితం ఎన్నికల్లో ఓటమిపాలై బీజేపీకి అధికారాన్ని అప్పగించింది. నాటి ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేసి 19 సీట్లకు పరిమితమైంది. ఈసారి అధికార సాధనే లక్ష్యంగా ముందుకు సాగుతోంది. ఇందులో భాగంగా సీపీఐ, సీపీఎం, సీపీ ఐ (ఎంఎల్), అంచాలిక్ గణ మోర్చా, సుగంధ ద్రవ్యాల వ్యాపారి, పార్లమెంటు సభ్యుడు, అఖిల భారత యునైటెడ్ డెమొక్రటిక్ ఫ్రంట్ (ఏఐయుడీఎఫ్) అధ్యక్షుడు బద్రుద్దీన్ అజ్మల్ పార్టీలతో పొత్తు పెట్టుకుంది. అజ్మల్ పార్టీ గత ఎన్నికల్లో 14 సీట్లు సాధించింది. ఈ పార్టీకి ముస్లింలలో మంచి పట్టుంది. గతఎన్నికల్లో కాంగ్రెస్, అజ్మల్ పార్టీ విడివిడిగా పోటీ చేసి దెబ్బతిన్నాయి. దీంతోఈసారి పొత్తు పెట్టుకున్నాయి. ఈసారి తమ కూటమి విజయం తథ్యమని పీసీసీ చీఫ్ రిపున్ బోరా ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ పార్టీలది అపవిత్ర కలయికని, ప్రజలు తిరస్కరిస్కరించడం ఖాయమని మరోవక్క బీజేపీ నేతలు పేర్కొంటున్నారు

# ఇక విమానాశ్రయాలు



**న్యూఢిల్లీ, మార్చి 16, (ప్రజాపాలన ప్రతినిధి) :** దేశంలో ప్రైవేటైజ్ చేసిన విమానాశ్రయాల వాటాలో ప్రభుత్వానికి మిగిలిన వాటాలను విక్రయించాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ విక్రయాల జాబితాలో బెంగళూరు, హైదరాబాద్, ఢిల్లీ, ముంబై ఉన్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఈ నాలుగు విమానాశ్రయాలలో ఎయిర్‌పోర్ట్ అథారిటీ(ఏఏఐ) వాటాలను విక్రయించేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టింది. వచ్చే ఆర్థిక సంవత్సరంలో మరో 13 ఎయిర్‌పోర్టులను ప్రైవేటైజ్ చేసే దిశగా ప్రభుత్వం యోచిస్తున్నట్లు వివరించాయి. ఈ అమ్మకాల ద్వారా ప్రభుత్వం రూ. 2.5 లక్షల కోట్లను సమకూర్చుకోవాలని చూస్తున్న విషయం విదితమే. గత నెలలో అత్యున్నత కార్యదర్శుల కమిటీ సమావేశంలో ఈ మేరకు ప్రణాళికలు చేసినట్లు తెలుస్తోంది.నాలుగు ఎయిర్‌పోర్టుల భాగస్వామ్య సంస్థ(జేవీ)లలో ఏఏఐకి ఉన్న వాటాల విక్రయంపై పౌర విమానయాన శాఖ తగిన పర్మిషన్స్ పొందనున్నట్లు అధికార వర్గాలు పేర్కొన్నాయి. రానున్న రోజుల్లో అనుమతుల అంశం కేబినెట్‌కు చేరనున్నట్లు తెలియజేశాయి. అయితే, వచ్చే ఏడాదిలో ప్రైవేటైజ్ చేస్తున్న జాబితాలోని లాభాలు లేని, లాభాలు గడించే 3 ఎయిర్‌పోర్టులను మిక్స్ చేయడం ద్వారా ఆకర్షణీయమైన ప్యాకేజీకి ప్రభుత్వం భావిస్తోంది. తొలి రౌండ్‌లో అదానీ గ్రూప్ లక్నో, అహ్మదాబాద్, జైపూర్, మంగళూరు, తిరువనంతపురం, గువాహటి విమానాశ్రయాలను దక్కించుకుంది. ఇదిలా ఉండగా ఏఏఐ నిర్వహణలో దేశవ్యాప్తంగా 100కుపైగా విమానాశ్రయాలున్నాయి. ముంబై ఎయిర్‌పోర్టులో అదానీ గ్రూప్ 74 శాతం వాటాను కలిగి ఉంది. ఏఏఐ వాటా 26 శాతం. హైదరాబాద్ ఎయిర్‌పోర్టులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతోపాటు, ఏఏఐ 26 శాతం వాటాను పొందాయి.కర్ణాటక ప్రభుత్వంతో కలసి బెంగళూరు ఎయిర్‌పోర్టులోనూ వాటా కలిగి ఉంది. ఢిల్లీ విమానాశ్రయంలో జీఎంఆర్ గ్రూప్ వాటా 54 శాతం.. ఏఏఐ 26 శాతం వాటాను పొందింది. ఫ్రాపోర్ట్, ఎరమన్ మలేషియా 10 శాతం చొప్పున వాటాలను కలిగి ఉన్నాయి.

# రాహుల్ అనుమానం.. నిజమేనా



**న్యూఢిల్లీ, మార్చి 16, (ప్రజాపాలన ప్రతినిధి) :** కాంగ్రెస్‌లో ఐదు రాష్ట్రాల ఎన్నికలకు ముందు అసంతృప్తి రాహుల్ గాంధీ ఊహించిందేనంటున్నారు. మోదీ వ్యూహంలో భాగంగా కొందరు అసంతృప్తి గళం విన్పిస్తున్నారని రాహుల్ గాంధీ గతంలో వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. 23 మంది కాంగ్రెస్ సీనియర్ నేతలు సోనియాకు లేఖ రాసిన సమయంలో రాహుల్ గాంధీ సీడబ్ల్యూసీ సమావేశంలో ఈ కామెంట్స్ చేశారు. దీనికి అప్పట్లో అభ్యంతరం తెలిపినా, జరుగుతున్న పరిణామాలు చూస్తే అది నిజమనిపించక మానదు.కాంగ్రెస్ కు శాశ్వత అధ్యక్షుడు లేరని, దాని కారణంగా పార్టీ సంస్థాగతంగా బలహీనపడుతుందన్నది సీనియర్ కాంగ్రెస్ నేతల వాదన. అయితే దీనిపై అసంతృప్తి నేతలతో సోనియా గాంధీ మాట్లాడారు. చల్లబడినట్లే కన్పించిన సీనియర్ నేతలు మళ్లీ దూకుడు పెంచారు. కాంగ్రెస్ పై విమర్శలు చేస్తుండటమే కాకుండా మోదీని ప్రశంసించడం రాహుల్ గాంధీ వ్యక్తం చేసిన అనుమానాలకు మరింత బలం చేకూరుస్తున్నట్లుంది.సోనియా గాంధీ అధ్యక్షురాలిగా ఉన్నంత వరకూ సీనియర్ నేతలు ఎవరూ నోరు మెదపలేదు. సోనియాతో తమకున్న రాజకీయ అనుబంధం, ఆమె తమకు ఇచ్చే ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకుని సీనియర్లు సంతృప్తిగానే ఉన్నారు. సోనియా తమ మాట వింటుందన్న నమ్మకం కావచ్చు. అయితే రాహుల్ జమానా వచ్చింది. సోనియా టెన్ జన్ పథ్ కే పరిమితమయ్యారు. పదేళ్ల నుంచి కాంగ్రెస్ పరిస్థితి బాగాలేదంటున్న సీనియర్ నేతలు ఏడేళ్లకు ముందు తాము అధికారంలో ఉన్న విషయాన్ని మర్చిపోయారు.రాహుల్ గాంధీ వస్తే తమకు ప్రాధాన్యత తగ్గుతుందని సీనియర్లు ఇప్పుడు ఈ జపం అందుకున్నారని తెలుస్తోంది. తమను పట్టించుకోక పోవడం, తమ సలహాలను, సూచలను తీసుకోకపోవడంతోనే సీ?నియర్లు రివర్స్ అయ్యారంటున్నారు. రాహుల్ గాంధీ కూడా వీరిని పెద్దగా పట్టించుకోవడంలేదు. 23 మంది అసంతృప్తి నేతలు పెద్దగా జనంలో ఆదరణ కలిగిన నేతలు కాకపోవడంతో కాంగ్రెస్ లైట్ గా తీసుకుంటుంది. వీరి వెనక మోదీ ప్రభావం కూడా ఉందన్న వ్యాఖ్యలు విన్పిస్తున్నాయి. మొత్తానికి రాహుల్ టార్గెట్ గానే సీనియర్ నేతలు ముందుకు వెళుతున్నట్లు కనపడుతుంది.

# స్టీల్ సిటీ.. కాదు.. పోర్టు సిటీ పోయో



**విశాఖపట్టణం, మార్చి 16, (ప్రజా పాలన ప్రతినిధి) :** వెనకటికి ఒక ముతక సామెత ఉంది. డోలొచ్చి మద్దెలతో తన గోడు చెప్పుకుందని, దాన్ని ఇప్పటి పరిస్థితులకు అనుగుణంగా మార్చుకుంటే ఉక్కుతో పోర్టు తన బాధను చెప్పుకుంది అనాలేమో. అవును మరి ఒక వైపు ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేటీకరణకు శరవేగంగా ఏర్పాట్లు చేస్తున్నారు. విశాఖ ఉక్కుకే దిక్కు లేని పరిస్థితి కనిపిస్తోంది. దక్షిణ కొరియాకు చెందిన పోస్కోకు ఉక్కుని అప్పగించేందుకు రెండేళ్ళ క్రీతమే ఒప్పందాలు కుదిరాయని కూడా ప్రచారంలో ఉంది. ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేట్ పరం చేయవద్దు అంటూ ఓ వైపు కార్మిక లోకమంతా ఏకమై ఆందోళన చేస్తున్నా కూడా కేంద్రం అసలు లెక్కచేయడంలేదు. ఉక్కు ప్రైవేటీకరణ విషయంలో ఒక ప్రత్యేక కమిటీని కూడా నియమించి జోరుగా కథ నడుపుతోంది. ఇదిలా ఉంటే ఇపుడు దేశంలోని మేజర్ పోర్టులను ప్రైవేట్ పరం చేస్తామంటూ ఏకంగా ప్రధాని మోడీ తాజాగా పోర్టుల మీద జరిగిన ఒక వెబ్‌నార్ లో చెప్పుకొచ్చారు. 2024 నాటికి ప్రైవేట్ పరం చేసే కార్యక్రమం ముగిసేలా టైం బౌండ్ ప్రోగ్రామ్ పెట్టుకుని మరీ కేంద్రం ముందుకు సాగుతోంది. విశాఖలోని హిందుస్థాన్ జింక్ కర్మాగారాన్ని గతంలో ప్రైవేట్ పరం చేశారు. ఇపుడు అది సిటీలో మచ్చుకు కూడా కనిపించడంలేదు. దానికి తీసుకున్న వేదాంత గ్రూప్ సంస్థ నష్టాల సాకు చూపి మూసేసింది. ఆ భూములలో ఇపుడు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారు. ఆ మధ్యన బీహెచ్ పీవీని కూడా ప్రైవేట్ పరం చేస్తామని ముందుకు ఉరికారు కానీ ప్రస్తుతానికి ఆగిపోయారు. ఇపుడు ఉక్కు వంటి అతి భారీ కర్మాగారం మీదనే కన్నేశారు. ఇక 19వ శతాబ్దం మొదటిలో బ్రిటిష్ వారి ద్వారా ప్రారంభం అయిన విశాఖ పోర్టుని ప్రైవేట్ రూట్ పట్టించాలనుకుంటున్నారు. విశాఖను పోర్ట్ సిటీ అని పిలుస్తారు. ఉక్కు నగరం అని చక్కగా అభివర్ణిస్తారు. అయితే ఈ పేర్లు భవిష్యత్తులో ఇలాగే ఉంటాయా అంటే చెప్పడం కష్టమే. బీజేపీ నాయకులు ఇవి ఎక్కడికీ పోవు అని చెబుతున్నారు. కానీ జాతీయ సంపదగా ఇవి ఉండవు అన్నది తేలుతున్న సత్యం. విశాఖలో ఎన్నో ప్రైవేట్ సంస్థలు ఉన్నాయి. పాతవి మూత పడితే కొత్తవి పుడుతున్నాయి. కానీ అవేవీ విశాఖ కీర్తి కిరీటంలో ఎప్పటికీ చేరలేవు. ఇపుడు దేశంలోనే అతి పెద్ద పోర్టుగా ఉన్న విశాఖ పోర్టుని కూడా ప్రైవేట్ బాట పట్టిస్తే గతమంతా ఘనకీర్తి అన్న మాటే విశాఖకు మిగులుతుంది. ఇక్కడ ఒక విషయం ఏంటి అంటే ఉక్కు కర్మాగారానికి, పోర్టుకు కూడా వేలాది భూములు ఉన్నాయి. మరి వాటి కోసమే ప్రైవేటీకరణ అయితే విశాఖ సంపద సాగరంలో కలసిపోయినట్లే.

# నిమ్మగడ్డకు వైసీపీ స్పెషల్ థ్యాంక్స్

**విజయవాడ, మార్చి 16, (ప్రజాపాలన ప్రతినిధి) :** దాదాపు జగన్ సర్కార్ అధికారంలోకి వచ్చి రెండేళ్ళు సమీపిస్తోంది. ప్రతిపక్షాలు ఈ రెండేళ్లలో అధికార వైసిపి పై నిప్పులే చెరుగుతూ వచ్చింది. గత ఏడాది జగన్ సర్కార్ మంచి ఫామ్ లో ఉందనుకున్న సమయంలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నిమ్మగడ్డ రమేష్ కుమార్ స్థానిక ఎన్నికలను వాయిదా వేసేసారు. దాంతో వైసిపి సర్కార్ నిమ్మగడ్డ రమేష్ కుమార్ పై న్యాయస్థానాల తో పాటు రాజకీయ యుద్ధమే చేసింది.నిమ్మగడ్డ రమేష్ కుమార్ రాజ్యాంగ బద్ధ పదవిలో ఉం డటంతో జగన్ సర్కార్ ఎత్తుగడలు సాగలేదు. కట్ చేస్తే నిమ్మగడ్డ రమేష్ కు మార్ తిరిగి జనవరిలో స్థానిక ఎన్నికల నగారా మోగించి షాక్ ఇచ్చారు. నిమ్మగడ్డ రమేష్‌కుమార్ పదవి నుంచి దిగిపోయాక స్థానిక ఎన్నికలు జరుపు కోవాలని భావించిన అధికారపార్టీ ఆయన నిర్ణయంపై సుప్రీం వరకు వెళ్ళి పోరాటం చేసినా ఫలితం లేకపోయింది.నేపథ్యంలో పంచాయితీ ఎన్నికల నుంచి మునిసిపల్, కార్పొరేషన్ ఎన్నికల వరకు చక చకా సాగిపోయాయి. అన్నిటా ఫ్యాన్ స్పీడ్ మామూలు రేంజ్ లో లేదు. దాంతో విపక్షాలకు ఇప్పుడు దిమ్మతిరిగి మైండ్ బ్లాంక్ అయ్యేపరిస్థితి ఏర్పడింది. రాజధాని ఉద్యమం తుస్సుమనేలా, ఉక్కు ఉద్యమం సెంటిమెంట్ ప్రభుత్వ వ్యతిరేక ఓట్లపై ఆశలు అన్ని గల్లంతు అయిపోయాయి. వీటితో పాటు టిడిపి, జనసేన, బిజెపి కలిసినా చెక్కుచెదరని జగన్ ఓటు బ్యాంక్ కోటను కొల్లగొట్టలేదని మరోసారి తేలిపోయింది. ఇంతటి ఘన విజయానికి మూల కారణం నిమ్మగడ్డ రమేష్ కుమార్ పట్టుబట్టి ఎన్నికలు జరపడమే అన్న సత్యం ఇప్పటికైనా ఫ్యాన్ పార్టీ గ్రహించి ఆయనకు ఇప్పుడు కృతజ్ఞతలు చెప్పక తప్పదు మరి. అయితే ఈ ఫలితాల తరువాత ఇటు అధికారపార్టీ కానీ అటు విపక్షాలు ఆయన ఊసే ఎత్తకపోవడం గమనార్హం. నిమ్మగడ్డ రమేష్ కుమార్ సైతం ఎంపిటిసి, జెడ్పి ఎన్నికలకు సాహసించకుండా సెలవుపై కొద్దిరోజులు వెళ్లడం కొసమెరుపు కానుంది.

# మూడు ఒక్కటైన కష్టమేనా

**గుంటూరు, మార్చి 16, (ప్రజా పాలన ప్రతినిధి) :** జగన్ ఫ్యాన్ గిర్రున తిరుగుతూ ఉంది. ఓట్లశాతం గణనీయంగా పెరిగింది. స్థానిక సంస్థల ఎన్నికలకు, అసెంబ్లీ ఎన్నికలతో పోలిస్తే వైసీపీ ఓట్ల షేర్ ఎక్కువయింది. జగన్ అధికారం చేపట్టిన 21 నెలల తర్వాత జరిగిన ఎన్నికల్లో వైసీపీ సునా మీ సృష్టించింది. పట్టణ ప్రాంతాల్లో జరిగిన ఈ ఎన్నికలలో వైసీపీ తన ఓట్లను గణనీయంగా పెంచుకోగలిగింది. జగన్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు విపక్షం అన్నింటా విఫలమవ్వడమే ఇందుకు కారణం. 2019లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో వైసీపీ?కి 50 శాతం ఓట్లు వచ్చాయి. అదేమున్సిపల్ ఎన్నికల ఫలితాలను పరిశీలిస్తే మరో మూడు శాతాన్ని పెంచుకోగలిగింది. 71 మున్సిపాలిటీలు, 11 కార్పొరేషన్లకు జరిగిన ఎన్నికల్లో వైసీపీకి 52.63 శాతం ఓట్లను సాధించగలిగింది. నిజానికి ఇది రికార్డు అని చెప్పాలి. ఏదైనా అధికారంలో ఉన్న పార్టీకి పట్టణ ప్రాంతాల్లో కొంత వ్యతిరేకత వ్యక్తమవుతుంది.అందునా వైసీపీ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోగానే కరోనా వచ్చింది. కరోనా సమయంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మరింత క్షీణించింది. అయినా జగన్ ఏ రాష్ట్రంలో లేని విధంగా కరోనా ను ఆరోగ్యశ్రీలోకి చేర్చారు. కరోనా వైరస్ సమయంలో జగన్ వ్యవహరించిన తీరు అందరి ప్రశంసలను అందుకుంది. ఇది వైసీపీకి ప్లస్ పాయింట్ గా మారింది. ఇక వార్డు వాలంటీర్ల వ్యవస్థ కూడా వైసీపీకి అదనపు బలం అ యింది.అందువల్లనే వైసీపీ తన ఓట్ల శాతాన్ని మూడు శాతం రెండేళ్ల తర్వాత కూడా పెంచుకోగలిగింది. గత శాసనసభ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి 40 శాతం ఓట్లు రాగా స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ కేవలం 30.73 శాతం ఓట్లను మాత్రమే సాధించుకోగలిగింది. జనసేనకు 4.67 శాతం ఓట్లు వచ్చాయి. బీజేపీకి 2.41 శాతం వచ్చాయి. ఈ లెక్కన చూస్తే టీడీపీ, జనసేన, బీజేపీ ఒక్కటైనా వైసీపీ ఓట్ల శాతాన్ని చేరుకోకపోవడం విశేషం. ఓట్ల శాతం గణనీయంగా పెరగడంతో పార్టీలో జగన్ నాయకత్వం పై మరింత విశ్వాసం

# రాజధాని నగరాల్లో పనిచేయని అమరావతి సెంటిమెంట్

**గుంటూరు, మార్చి 16, (ప్రజా పాలన ప్రతినిధి) :** కార్పొరేషన్ ఎన్నికల్లో టీడీపీ ఎక్కడ ఓడినా విజయవాడ, గుంటూరుపై మాత్రం చాలా ఆశలు పెట్టుకుంది. ఈ రెండు మున్సిపాల్టీలు ఆ పార్టీ కలల సౌధాలు. ఐదేళ్ల ప్రభుత్వంలో ఈ రెండు కార్పొరేషన్లలోనే ఎక్కువ అభివృద్ధి జరిగింది అన్నది కూడా వాస్తవం. అలాంటిది ఈ రెండు చోట్లా కూడా టీడీపీ ఘోరంగా ఓడిపోయింది. ఉన్నంతలో విజయవాడలోనే ఆ పార్టీకి సీట్ల కంటే కనీసం చెప్పుకోదగ్గ ఓట్లు అయినా వచ్చాయి. అమరావతి విస్తరించి ఉన్న గుంటూరు జిల్లా.. రాజధానికి కూతవేటు దూరంలో ఉన్న ఈ ప్రతిష్టాత్మక కార్పొరేషన్లో మాత్రం టీడీపీ ఘోరంగా ఓడింది. కమ్మ సామ్రాజ్యానికి పెట్టని కోటగా ఉండడంతో పాటు రాజధాని ఉద్యమం యేడాదికి పైగా జరుగుతున్నా టీడీపీ నామమాత్రపు పోటీ కూడా ఇవ్వలేకపోయింది. గుంటూరు కార్పొరేషన్‌కు చివరిగా 2005లో ఎన్నికలు జరిగాయి. 16 ఏళ్ల తర్వాత జరిగిన ఎన్నికల్లో కంచుకోటలో సత్తా చాటుకోవాల్సిన టీడీపీ అడ్డదిడ్డమైన ప్లానింగ్‌తో పరువు పోగొట్టుకుంది. మొత్తం 57 డివిజన్లకు గాను వైసీపీ 45, టీడీపీ 8, బీజేపీ, జనసేన 4, ఇతరులు 2 చోట్ల విజయం సాధించారు. కర్ణుడు చావుకు అనేక కారణాలు అన్నట్టు ఇక్కడ టీడీపీ ఘోర వైఫల్యానికి అనేక కారణాలు ఉన్నాయి.ఇది నిజంగా విచిత్రమే? పలు డివిజన్లలో పోటీ చేసే వాళ్లకు నామినేషన్లు పూర్తి చేసేవారు? న్యాయ పరమైన సలహాలు ఇచ్చేవారే లేకుండా పోయారు. దీంతో రెండు డివిజన్లలో నామినేషన్లు సరిగా వేయలేక స్క్రూటినీలో పోగొట్టుకోవాల్సి వచ్చింది. కీలక కార్పొరేషన్ పట్ల అటు రాష్ట్ర నాయకత్వం కావొచ్చు.. ఇటు స్థానిక నాయకత్వం కావొచ్చు ఎన్నికలకు ముందే ఎంత ఉదాశీనంగా ఉందో అర్ధమవుతోంది.గుంటూరు జిల్లా టీడీపీలో అందరూ ఉద్దండులే? వారంతా ఎన్నికల్లో ఓటమి తర్వాత పేరుకు మాత్రమే సీనియర్లుగా ఉంటూ పార్టీని ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. ఇంత ప్రతిష్టాత్మక కార్పోరేషన్‌కు ఎన్నికలు జరుగుతున్నా యరపతినేని శ్రీనివాసరావు, ఉమ్మడి జిల్లా పార్టీ మాజీ అధ్యక్షుడు జీవీ. ఆంజనేయులు, మాజీ మంత్రులు ఆలపాటి రాజా, నక్కా ఆనంద్‌బాబు, ప్రత్తిపాటి పుల్లారావు, ధూళిపాళ్ల నరేంద్ర, కొమ్మాలపాటి శ్రీధర్ వీరంతా ఏమైపోయారో కూడా తెలియదు. సీనియర్ నేతలు ఎవ్వరూ కూడా తమకెందుకులే అన్న ధోరణితో ఉండడంతో కూడా పార్టీకి దెబ్బ కొట్టింది. వీరిలో చాలా మంది నాయకులకు మునిసిపల్ ఎన్నికలు సొంత నియోజకవర్గాల్లో లేకపోయినా వీరు కూడా మాకెందుకులే అని పట్టించుకోలేదు.ఇక ముందుగానే పశ్చిమ ఇన్‌చార్జ్ కోవెలమూడి రవీంద్ర (నాని) ని మేయర్ అభ్యర్థిగా ప్రకటించారు. ఇప్పటికే ఈ రెండు జిల్లాల్లో కమ్మ పెత్తనం పార్టీలో ఎక్కువైందన్న విమర్శలు ఉన్నాయి. పక్కనే ఉన్న విజయవాడతో పాటు గుంటూరు మేయర్ అభ్యర్థులను ఈ వర్గానికే ముందుగా ఎనౌన్స్ చేయడం కూడా రెండు చోట్లా మైనస్ అయ్యింది. నగరంలో ఎప్పటి నుంచో మైనార్టీలు గతంలో కాంగ్రెస్ ఆ తర్వాత వైసీపీ ఉంటే ? వైశ్య వర్గం టీడీపీకే సపోర్ట్ చేస్తోంది. ఈ సారి వైశ్యలకు అవకాశం ఇవ్వకపోవడంతో ఆ వర్గం ఓటర్లు కూడా పార్టీకి దూరమయ్యారు. ఈ వర్గం నుంచి పశ్చిమ ఎమ్మెల్యేగా గెలిచిన మద్దాలి గిరి పార్టీ మారిపోవడం కూడా మైనస్‌లలో ఒక మైనస్.ఆర్థికంగా కూడా అటు పార్టీ అధిష్టానంతో పాటు స్థానిక నేతలు ఎవ్వరూ పట్టించుకోలేదు. చాలా మంది కార్పొరేటర్ అభ్యర్థులు అయితే మాకు ఎంపీ జయదేవ్ సాయం చేస్తారని చెప్పగా? జయదేవ్ కూడా ఈ ఖర్చంతా నాకెందుకు అని పట్టించుకోలేదు. మేయర్ అభ్యర్థి చేసిన సాయం ఎవ్వరికి ఓ మూలకు కూడా రాలేదు. టీడీపీకి ఓటమికి ఆర్థికంగా వెనకబడడం కూడా కారణమే.టీడీపీ ముందు నుంచి అమరావతి సెంటిమెంట్ గట్టెక్కిస్తుందన్న అతి ధీమాతో ఉంది. ఆ సెంటిమెంట్‌ను ప్రజలు ఏ మాత్రం పట్టించుకోలేదు. సంక్షేమంతో పాటు మరో మూడేళ్లు ఈ ప్రభుత్వమే ఉంటుందని? ప్రభుత్వంతోనే కలిసి నడుద్దామని ప్రజలు డిసైడ్ అయిపోయారు. దీనికి తోడు అధికార పార్టీ నేతల్లో రాష్ట్ర నాయకులు కూడా గుంటూరుపై బాగా ఫోకస్ పెట్టడం కూడా ఆ పార్టీకి కలిసి వచ్చింది.



## 'సలార్' లో నెంబర్ వన్ ఐటమ్.. హీరోయిన్ నే బుక్ చేసిన ప్రభాస్?



నేషనల్ స్టార్ ప్రభాస్ – సెన్సేషనల్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ కాంబోలో వస్తున్న మూవీ సలార్. బాహుబలి తో తన కటౌట్ స్టామినా ఏంటో చాటి చెప్పాడు రెబల్ స్టార్. ఇక కేజీఎఫ్ తో తన రేంజ్ ఏంటో పిక్చర్ క్లియర్ చేశాడు ప్రశాంత్ నీల్. మరి వీరిద్దరి కలయికలో రాబోతున్న మూవీ ఎలా ఉంటుందంటే.. అది మన ఊహ! అయితే.. లేటెస్ట్ గా ఈ సినిమాకు సంబంధించిన ఓ అప్డేట్ బయటకు వచ్చింది. 'సలార్' లాంటి భారీ యాక్షన్ ఎంటర్ టైనర్లో ఎలాంటి వెలితి లేకుండా చూస్తున్నాడట ప్రశాంత్. ఇందులో భాగంగా అద్దిరిపోయే ఐటమ్ నంబర్ ను యాడ్ చేయబోతున్నాడని తెలిసింది. మరి ధూమ్ ధామ్ గా కనిపించే సలార్.. ఐటమ్ తో చిందేయకపోతే ఏం బాగుంటుంది? అందుకే.. స్క్రిప్టులో చోటిచ్చేశాడట! అంతేకాదు.. దుమ్ము లేని పోయే సెట్ ను కూడా దీనికోసం ప్రిపేర్ చేస్తున్నాడట. అయితే.. సలార్ సరసన ఆడిపాడే ఆ సుందరి ఎవరైతే బాగుంటుందని తీవ్రంగా ఆలోచించి ఆప్షన్లన్నీ తిరగేసి.. ఓ కత్తిలాంటి ఫిగర్ ను ఫైనల్ చేశారట. ఆమె మరెవరో కాదు.. తన అందచందాలతో మతులు పోగొట్టిన కేజీఎఫ్ హీరోయిన్ శ్రీనిధి శెట్టి! ఈ వార్త.. ఫుల్లుగా చక్కర్లు కొడుతోంది. అయితే.. ఈ బ్యూటీ ఆల్మోస్ట్ కన్ఫాం అయిపోయిందని అంటున్నారు. కేజీఎఫ్ లో ఛాన్సిచ్చి భారీ హిట్ ఇచ్చిన ప్రశాంత్ కోరడంతో ఎలా నో అంటుంది..? అందుకే.. తప్పకుండా ఎస్ అందట! ఇప్పటికే.. హై ఓల్టేజ్ ఎక్స్ పెక్టేషన్స్ గ్రాబ్ చేసిన సలార్.. ఈ పాటతో ఇంకేం చేస్తాడో చూడాలి. హొంబలే ఫిల్మ్స్ నిర్మిస్తున్న ఈ చిత్రం వచ్చే ఏడాది ఏప్రిల్ 14న రిలీజ్ కాబోతోంది.

## లూసీఫర్ స్క్రిప్టు రెడీ.. బాస్ ఫుల్ హ్యాపీస్.. షూటింగ్‌కు గ్రీన్ సిగ్నల్!



రీ–ఎంట్రీ తర్వాత మెగాస్టార్ చిరంజీవి యమా స్పీడు మీదున్నారు. ప్రస్తుతం ఆయన ఏకంగా నాలుగు సినిమాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఇందులో మొదటిది ఆచార్య. సక్సెస్ ఫుల్ డైరెక్టర్ కొరటాల శివ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రానికి గుమ్మడి కాయకూడా కొట్టేశారు. సమ్మర్ లో స్లాట్ బుక్ చేసిన ఈ మూవీని.. మే 13న గ్రాండ్ గా రిలీజ్ చేయబోతున్నారు. ఈ మూవీ తర్వాత లైన్లో ఉన్నది మోహన్ రాజా దర్శకత్వంలో తెరకెక్కాల్సిన 'లూసిఫర్' అన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే కొబ్బరి కాయ కొట్టిన ఈ మూవీ.. రెగ్యులర్ షూట్ కోసం వెయిట్ చేస్తోంది. అయితే.. అందుతున్న లేటెస్ట్ అప్డేట్ ప్రకారం.. షూట్ కు సర్వం సిద్ధమైపోయిందట. స్క్రిప్టులో మార్పులు చేర్పులు అన్నీ పక్కాగా ఫినిష్ అయిపోయాయట. తెలుగు నేటివిటీతోపాటు మెగా అభిమానులను అలరించే అంశాలను కూడా యాడ్ చేశారట. మెగాస్టార్ నుంచి ప్రేక్షకులు ఆశించే అన్ని కోణాలు ఇందులో ఉండేట్టు చూసుకున్నాడట దర్శకుడు. అంతా సిద్ధం చేసి ఫైనల్ స్క్రిప్టును మెగాస్టార్ కు చూపించాడట.

అది చూసిన చిరంజీవి పూర్తిస్థాయిలో సంతృప్తి చెందాడట. అంతేకాదు.. వెంటనే షూటింగ్ కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశాడట. దీంతో.. మండుతున్న ఎండల్లోనే లూసిఫర్ పట్టాలెక్కబోతోంది. ఏప్రిల్ రెండో వారం నుంచి ఈ మూవీ రెగ్యులర్ షూట్ ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారట.

## ఈ మాస్ కాంబోలో సినిమా వస్తే బాక్సాఫీస్ బద్దలే..!



సూపర్ స్టార్ మహేష్ బాబు – సెన్సేషనల్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్ లో ఓ సినిమా తెరకెక్కనుందని అప్పట్లో వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. ఈ ప్రాజెక్టుకు సంబంధించి ఇద్దరి మధ్య చర్చలు జరిగాయని.. మహేష్ కూడా దీనికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడని అన్నారు. 'అర్జున్ రెడ్డి' తో నేషనల్ వైడ్ గా సెన్సేషన్ క్రియేట్ చేసిన సందీప్ తో మహేష్ సినిమా చేస్తున్నాడనగానే ఫ్యాన్స్ కూడా ఖుషీ అయ్యారు. అయితే అవన్నీ రూమర్స్ గానే మిగిలిపోయాయి. అయితే ఈ క్రేజీ కాంబోలో మూవీ మరోసారి తెరపైకి వచ్చింది. సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో మహేష్ బాబు ఓ కమర్షియల్ యాడ్ షూట్ లో పాల్గొంటున్నారు. అన్నపూర్ణ స్టూడియోస్ లో ఈ యాడ్ కి సంబంధించిన షూటింగ్ జరుగుతోంది. ఇందులో మహేష్ తో పాటు మిల్కీబ్యూటీ తమన్నా కూడా యాక్ట్ చేస్తోంది. అవినాష్ గోవర్కర్ ఫోటోగ్రఫీ చేస్తున్నారు. అయితే మహేష్ సతీమణి నమ్రత ఈ షూట్ లోకేషన్స్ లోని ఫోటోలని సోషల్ మీడియా మధ్యమాలలో షేర్ చేసింది.

ఈ ఫోటోలో మహేష్ – సందీప్ ఒకరినొకరు చూసుకుం టూ దేని గురించో సీరియస్ గా డిస్కష్ చేసుకుంటున్నట్లు కనిపిస్తోం ది. దీంతో ఈ మాస్ కాంబినేషన్ లో ఓ సినిమా చేస్తే బాగుంటుం దని.. ఆ ప్రాజెక్ట్ సెట్ చేసే బాధ్యత తీసుకోండి అంటూ ఫ్యాన్స్ నమ్రతను రిక్వెస్ట్ చేస్తూ కామెంట్స్ పెడుతున్నారు. ప్రస్తుతం సోషల్ మీడియాలో మహేష్ – సందీప్ ప్రాజెక్ట్ గురించే చర్చ జరుగుతోంది. మరి అభిమానుల కోరిక మేరకు రాబోయే రోజుల్లో వీరి కలయికలో ఓ మూవీ వస్తుందేమో చూడాలి.

## జేజమ్మను కన్న అమ్మా నాన్నలను చూశారా?



టాలీవుడ్ అగ్ర కథానాయికగా అనుష్క అందుకోని శిఖరం లేదు. ఇండస్ట్రీ స్టార్ హీరోలందరి సరసనా నాయికగా నటించింది. నవతరం హీరోలకు స్వీటీ ఒక ఆప్షన్ గా కొనసాగింది. అటు తమిళ పరిశ్రమలోనూ అగ్ర హీరోయిన్ హోదాను ఆస్వాధించింది. సంచలనాల పాన్ ఇండియా సినిమా బాహుబలి లో దేవసేన పాత్రతో ప్రపంచవ్యాప్తంగా తన ఖ్యాతి విస్తరించింది. జేజమ్మగా అరుంధతిగా తెలుగు వారి గుండెల్లో కొలువై ఉన్న స్వీటీ ఇటీవల ఎందుకనో స్తబ్ధుగా ఉన్నారు. అనుష్క పెళ్లి మూడ్ లో ఉన్నారని .. ఇంట్లో వాళ్లు వరుడిని వెతుకుతు న్నారని.. త్వరలోనే ఓ ఇంటిది అయిపోనుందని రకరకాల గాసిప్పులు షికార్ చేశాయి. వాటిని అనుష్క ఖండించనూ లేదు. అలాగని నిజమేనని చెప్పలేదు. దీంతో అభిమానులు చాలా కన్ఫ్యూజన్ లో ఉన్నారు. నిశ్శబ్దం రిలీజయ్యాక మరో సినిమాకి కమిటైన జాడ కనిపించడం లేదు. ఒప్పుకున్నవి చేయాల్సి ఉన్నా కానీ ఎందుకనో స్వీటీ సైలెంటుగానే ఉంటున్నారు. ఉన్నట్టుండి ఇదిగో ఇలా నేడు తన తల్లిదండ్రులతో స్వీటీ ఇన్ స్టాలో ప్రత్యక్షమయ్యారు. అమ్మా నాన్నకు పెళ్లిరోజు శుభాకాంక్షలు అంటూ ఎంతో ఆనందంగా కనిపించారు. స్వీటీ ఎంతో సాంప్రదాయ బద్ధంగా ఎంతో అందంగా కనిపిస్తున్నారు ఈ ఫ్రేమ్ లో. తన తల్లి గారిని అమ్మ అని ప్రస్థావించిన అనుష్క నాన్నను పాపా అని పిలవడం ఆసక్తికరం. ఇక మంగుళూరులోని స్వీట్ హోమ్ లో ఎంతో సంతోషంగా ఉన్న స్వీటీ తొందర్లోనే మంచి శుభవార్త చెప్పనున్నారా? లేక మళ్లీ కెరీర్ పరంగా బిజీ అవుతారా? అన్నది వేచి చూడాలి.

## దేవ్ విషయంలో దిల్ రాజునే ఒప్పించాడు ప్రేక్షకులను గుణశేఖర్ ఒప్పించలేడా?



గుణశేఖర్ దర్శకత్వంలో వచ్చిన రుద్రమదేవి విడుదల అయ్యి దాదాపు ఆరు సంవత్సరాలు అవుతుంది. అప్పటి నుండి గుణశేఖర్ తదుపరి సినిమా గురించి ప్రేక్షకులు ఎదురు చూస్తున్నారు. ఎట్టకేలకు గుణశేఖర్ తదుపరి సినిమా శాకుంతలం ను మొదలు పెట్టాడు. తాజాగా పూజా కార్యక్రమాలు మొదలు పెట్టిన ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ను మరో వారం పది రోజుల్లోనే ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లుగా పేర్కొన్నారు. శకుంతల దుష్యంతుడి ప్రణయ గాథ తో ఈ సినిమా రూపొందుతున్న విషయం తెల్సిందే. శకుంతలగా సమంత కనిపించబోతుంటే దుష్యంతుడి పాత్రకు గాను మలయాళ కొత్త నటుడు దేవ్ మోహన్ ను ఎంపిక చేశారు. ఇంత భారీ సినిమా అంత పెద్ద స్టార్ హీరోయిన్ సినిమా లో ముక్కు మొహం తెలియని దేవ్ ను ఎంపిక చేయడం ఏంటీ అంటూ గుణశేఖర్ పై విమర్శలు వస్తున్నాయి. ఇలాంటి సమయంలో దిల్ రాజు చేసిన వ్యాఖ్యలు జనాలను కాస్త కూల్ చేసినట్లుగా ఉన్నాయి.

శాకుంతలం సినిమా నిర్మాణంలో గుణశేఖర్ తో పాటు దిల్ రాజు కూడా భాగస్వామి అవుతున్నారు. కథ విన్న తర్వాత తప్పకుండా ఇదో అద్భుత దృశ్య కావ్యంగా నిలుస్తుందనే ఉద్దేశ్యంతో తాను భాగస్వామ్యం అయ్యేందుకు ముందుకు వచ్చానంటూ దిల్ రాజు చెప్పుకొచ్చాడు. శకుంతలగా సమంత ఓకే కాని దుష్యంతుడి పాత్రకు మరెవ్వరైనా అయితే బాగుండేది కదా అని తాను గుణశేఖర్ గారి వద్ద ప్రస్తావించిన సమయంలో అప్పటికే తీసిన ఫొటో షూట్ కొన్ని వీడియోలను చూపించారు. వాటిని చూసి దుష్యంతుడి పాత్రకు ఖచ్చితంగా అతడు న్యాయం చేస్తాడని తప్పకుండా ప్రేక్షకులు కూడా దుష్యంతుడిగా దేవ్ ను అంగీకరిస్తారని అభిప్రాయం వ్యక్తం చేశారు. దుష్యంతుడి పాత్రకు దేవ్ ను ఎంపిక చేసి హీరోయిన్ సమంత మరియు మోస్ట్ బిజినెస్ మైండెడ్ అయిన దిల్ రాజును ఒప్పించిన గుణశేఖర్ ఖచ్చితంగా ప్రేక్షకులను కూడా ఒప్పిస్తాడనే నమ్మకం వ్యక్తం అవుతోంది. సినిమాలో దుష్యంతుడి పాత్రకు కొత్త ఫ్రెష్ ఫేస్ అయితేనే బాగుంటుందనే అభిప్రాయంతో గుణశేఖర్ ఈ నిర్ణయాన్ని తీసుకున్నట్లుగా చెబుతున్నారు.

## 'అరణ్య' నుంచి హృదయం ద్రవింపచేసే 'హృదయమే' సాంగ్..!




హ్యాండ్సమ్ హంక్ రానా దగ్గుబాటి నటిస్తున్న తాజా చిత్రం "అరణ్య". ప్రభు సాల్మన్ తెరకెక్కించిన ఈ చిత్రం మార్చి 26న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో ప్రమోషనల్ కార్యక్రమాల స్పీడ్ పెంచిన మేకర్స్.. ఇటీవలే ట్రైలర్ మరియు 'వెళ్ళు వెళ్ళు' అనే సాంగ్ రిలీజ్ చేయగా మంచి స్పందన తెచ్చుకున్నాయి. ఈ క్రమంలో తాజాగా సినిమాలోని 'హృదయమే' అనే గీతాన్ని విడుదల చేశారు. 'హృదయమే జ్వలించేనే.. ప్రాణమే విడిచి పోయేనే..' అంటూ సాగే ఈ సోల్ ఫుల్ సాంగ్ కి శాంతను మోయిత్ర స్వరాలు సమకూర్చారు. 'నీలిమబ్బుని అడుగు నిజం తెలుపుతుంది.. పూలతీగనడుగు తావి తెలుపుతుంది.. చిన్ని మొగ్గనడుగు చిగురు తెలుపుతుంది' అంటూ అడవులు – ప్రకృతికి సంబంధించిన పదాలు వచ్చేలా లిరిసిస్ట్ వనమాలి సాహిత్యం అందించారు. ఈ గీతాన్ని హరి చరణ్ శేషాద్రి ఆలపించారు. హృదయం ద్రవింపచేసేలా ఉన్న ఈ 'హృదయమే' పాట శ్రోతలను ఆకట్టుకుంటోంది. కాగా తెలుగు తమిళ హిందీ భాషలలో రూపొందిన 'అరణ్య' చిత్రంలో తమిళ నటుడు విష్ణు విశాల్ – జోయా హుస్సేన్ – శ్రియ పిల్గావోంకర్ ఇతర ముఖ్య పాత్రలు పోషించారు. ఈరోస్ ఇంటర్నేషనల్ సంస్థ ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్ తో నిర్మిస్తోంది. హిందీలో 'హాథీ మేరే సాథీ'.. తమిళంలో 'కాదన్' పేర్లతో విడుదల కానుంది. పర్యావరణ సమస్యలు – అటవీ నిర్మూలన – జంతువుల సంరక్షణ వంటి అంశాలను చర్చిస్తూ సందేశాత్మకంగా ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. ఈ చిత్రానికి ఆస్కార్ అవార్డ్ గ్రహీత రసూల్ పోకుట్టి సౌండ్ డిజైన్ చేయగా.. ఎ.ఆర్. అశోక్ కుమార్ సినిమాటోగ్రాఫర్ గా వ్యవహరించాడు.

మాస్టర్ కీ TV
(అంబేడ్కర్ TV)
జై భీం,
మీరు నాయకుడిగా ఎదగాలని అనుకుంటున్నారా...?
మీరనుకున్న వార్తలు రావాలని కోరుకుంటున్నారా...?
పెట్టుబడి లేకుండా ఆదాయం పొందాలని అనుకుంటున్నారా...?
మీరూ మీ అసెంబ్లీ నియోజకవర్గం లో
టీవీ ఛానల్ ఓనర్ గా కావాలని అనుకుంటున్నారా...?
అయితే రండి, కదలి రండీ
బహుజనాభివృద్దే.. దేశాభివృద్ధి అని నిరూపిద్దాం

1. ఈ దేశంలో ఉన్న ఫోర్త్ ఎస్టేట్ (మీడియా రంగం) బహుజనుల సమస్యల మీద ప్రచారం చేయడం లేదని మీ అందరికీ తెలుసు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా విలేఖరులకు సామాజిక కార్యకర్తలకు, అంబేడ్కర్, పూలే సంఘం నాయకులకు, కనీసం 100 మంది తెలిసిన గ్రూపునాయకులకు టీవీ ఛానల్ ప్రతినిధిగా / యజమానిగా అవకాశం ఇవ్వబడును.
2. జీవిత కాలంలో ఆయా అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతినిధిగా / యజమానిగా నియమించబడును.
3. ఆయా ప్రతినిధికి ప్రకటనల ఆదాయం (Advertising Revenue)లో ప్రకటనలపై 40% ఆదాయం ఇవ్వబడును.
4. వార్తలను స్వేచ్ఛాయుతంగా ప్రసారం (Telecast) చేసే వీలు కల్పించబడును.

సంప్రదించండి
Tel No: 9849031420 ,9440918143, 94409 18371, 94400 53858, 93473 50692,8008840506, 9440077239, 7798832998, 76600 27678.
Office: Ambedkar TV Channel, 3rd Floor, Dault Plaza, Main Road, Besides Bata Showroom, Lakdi ka pool, Hyderabad - 500004
E- mail : ambedkartvchannel2018@gmail.com www.ambedkartv.org

Printed,Published & Owned by: (Sajja Dhananjaya Sarath, Printers) :SEHASAI PRINTERS, D. 3-88, CHANRA TEATRE, GOSALA MAIN ROAD PENAMALURU MANDAL, DIST KRISHNA , ANDHRAPRADESH.,Published at H.No. 5+-61-3,Rajendra Nagar,Seetham peta, Visakha patnam-16,Andhrapradesh,India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531, Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com